

ఎయిమ్స్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి జాదవ్ మంత్రులు లోకేష్, సత్యకుమార్

స్నాతకోత్సాహం

- ఎయిమ్స్‌లో విద్యార్థులకు పట్టాలు అందజేసిన రాష్ట్రపతి ముర్ము
- మహిళా వైద్యుల శాతంపై ద్రౌపదిముర్ము హర్షం
- వైద్యులు చిత్తశుద్ధితో సేవకు ప్రాధాన్యమివ్వాలన్న రాష్ట్రపతి
- కేంద్ర సహాయమంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రి సమక్షంలో వేడుక
- ఇకపై మౌలిక సదుపాయాలకు లోటు రానివ్వం: సీఎం

మంగళగిరి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల కేరింతలు.. వారి కుటుంబసభ్యులు, తల్లిదండ్రుల ఆనందోత్సాహాలు.. అతిరథులకు స్వాగత సత్కారాల మధ్య మంగళవారం మంగళగిరి ఎయిమ్స్ తొలి స్నాతకోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సాధారణంగా స్నాతకోత్సవాలకు గవర్నర్ చాన్సలర్ హోదాలో పాల్గొంటారు. అయితే ఏకంగా రాష్ట్రపతి హాజరుకావడంతో ఈ వేడుకకు విశేషమైన ప్రాధాన్యం ఏర్పడింది. ఎయిమ్స్ స్నాతకోత్సవానికి చాన్సలర్ హోదాలో కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖమంత్రి జేపీ నడ్డా హాజరుకావాల్సి ఉండగా ఆ స్థానంలో ఆ బాధ్యతలను కేంద్ర ఆయుష్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావుజాదవ్ నిర్వర్తించారు. జాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో రాష్ట్రపతి నలుగురు విద్యార్థులు బంగారు పతకాలను అందజేశారు. ఓవరాల్ అకడమిక్ టాపర్‌గా కేరళకు చెందిన లియా అజీ, బెస్ట్ మేల్ టాపర్‌గా ఏపీకి చెందిన దాసరి దివ్యాంశ్, బెస్ట్ ఫీమేల్ టాపర్‌గా పంజాబ్‌కు చెందిన సుప్రభసింహ్, బెస్ట్ ఇంటర్నషిప్‌గా కేరళకు చెందిన వీకే అధీరా ప్రభృతులు బంగారు పతకాలను అందుకున్నారు. 47 మంది ఎంబీబీఎస్ గ్రాడ్యుయేట్లు, మరో నలుగురు పోస్ట్ డాక్టోరల్ సర్టిఫికెట్ కోర్సు విద్యార్థులకు కేంద్రమంత్రి ప్రతాప్‌రావ్‌జాదవ్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్‌తో కలిసి డిగ్రీలను ప్రదానం చేశారు. ఎయిమ్స్ మంగళగిరి సెంటర్ ఫర్ మెడికల్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ బ్రోచర్‌ను కేంద్ర సహాయమంత్రి ఆవిష్కరించారు.

47 మందిలో 17 మంది మహిళలే

ఎయిమ్స్‌లో డిగ్రీలు తీసుకున్న 47 మందిలో 17 మంది మహిళలే. దీనిపై రాష్ట్రపతి ముర్ము హర్షం వ్యక్తం చేశారు. వైద్యవృత్తిలో పెరుగుతున్న మహిళల భాగస్వామ్యంతోపాటు వారి గణనీయమైన సహకారాన్ని చూస్తుంటే అభివృద్ధి చెందుతున్న సమాజంగా మారుతున్నట్లు అనిపిస్తోందన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌కు మొదటి బ్యాచ్ విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్లన్నారు. తన ప్రసంగంలో ముందుగా ఆమె మంగళగిరి క్షేత్రాన్ని గురించి ప్రస్తావించి వేదికపై నుంచే పానకాలస్వామికి నమస్కారాలను తెలిపారు. నరసింహస్వామి చెంత వైద్య విద్యను అభ్యసించిన విద్యార్థులందరూ ఎంతో అదృష్టవంతులన్నారు. వైద్యులు సేవకు ప్రాధాన్యమివ్వాలని, యువ వైద్యులు మరింత చిత్తశుద్ధితో వ్యవహరించాలని తెలిపారు. ప్రజలు పూర్తిస్థాయి ఆరోగ్యవంతులుగా ఉండాలని.. అందుకోసం ప్రతి ఒక్కరూ తమతమ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు.

దేశ భవిష్యత్ నగరంగా అమరావతి : చంద్రబాబు

దేశ భవిష్యత్ నగరాల్లో ఏపీ రాజధాని అమరావతి ప్రముఖంగా నిలువబోతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. దేశంలోని ఎయిమ్స్‌లన్నింటిలోనూ రాజధాని అమరావతి పరిధిలోని మంగళగిరి ఎయిమ్స్ నెంబర్‌వన్‌గా నిలుస్తుందన్న నమ్మకం తనకుందని చెప్పారు. మంగళగిరి ఎయిమ్స్‌లో ఇకమీదట ఎలాంటి మౌలిక సదుపాయాలకు లోటు రానివ్వబోమని హామీ ఇచ్చారు. దేశంలోని ఏ ఎయిమ్స్‌లో కూడా ఇంత సుందరమైన, ఆహ్లాదకరమైన వాతావరణం లేదన్నారు. ముర్ము సామాన్య ఆదివాసీ కుటుంబం నుంచి వచ్చి దేశ అత్యున్నత పదవిని సాధించడం చాలా గొప్ప విషయమన్నారు. కష్టపడితే ఈ ప్రపంచంలో సాధించలేనిది ఏదీ లేదనడానికి ద్రౌపదిముర్ము జీవితమే ఒక ఉదాహరణ అని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రపతి ద్రౌపదిముర్మును శాలువతో సన్మానించి తిరుమల శ్రీవారి మెమొంటోను అందజేశారు. రాష్ట్రపతికి మంగళగిరి నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న మంత్రి నారా లోకేశ్ మంగళగిరి చేనేత చీరెను బహూకరించారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ మదబానందకర్, కలెక్టర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రూ.1.70 కోట్లు

ఎక్కడివి?



పేర్నినాని గోడౌన్ వద్ద సంచుల్లోకి బియ్యం ఎత్తేపనిలో హమాలీలు

తెరపైకి బందరు బంధాలు..!
- పేర్నినానికి కూటమి నేతల అండ..!
- 3,708 బస్తాల బియ్యానికి లెక్కలు లేవని అంగీకరించినా నోరు మెదపని కూటమి నేతలు

8లో

డబ్బులు సమకూర్చింది ఫణి

- పేర్నినానితో ఇతనికి వ్యాపార లావాదేవీలు
- టీడీపీ మాజీ ఎంపీకీ ఫణి కుటుంబంతో సన్నిహిత సంబంధాలు
- పౌరసరఫరాల శాఖకు అద్దెకు ఇచ్చినవి రెండు గోదాములు
- ఒక గోదాము అత్త పేరుతో.. మరో గోదాము భార్య పేరుతో
- సత్య వేర్ హౌసింగ్‌లోనూ భారీగా గోల్‌మాల్
- నెల రోజుల ముందే గోదాము నుంచి బియ్యం తరలింపు
- బియ్యం తగ్గినా గుట్టుచప్పుడు కాకుండా సరిపెట్టేసిన అధికారులు
- అద్దెకు ఇచ్చిన నాటి నుంచి లెక్కలు తేలిస్తేనే గుట్టు వీడేది

(విజయవాడ/మచిలీపట్నం - ఆంధ్రజ్యోతి)

మాజీ మంత్రి, కృష్ణా జిల్లా వైసీపీ అధ్యక్షుడు పేర్ని నాని గోదాముల నుంచి పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టిన కేసులో జరిమానాగా చెల్లించిన మొత్తం ఎక్కడి నుంచి సమకూర్చారన్న దానిపై అధికారులు దృష్టి సారించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జరిమానా రూపంలో చెల్లించిన సుమారు రూ.1.70 కోట్లలో కోటి రూపాయల వరకు మచిలీపట్నంకు చెందిన 'ఫణి' అనే వ్యక్తి సమకూర్చినట్లు సమాచారం. సుమారు రూ.1.70 కోట్లు వైట్‌లో చూపడం అంటే అంత తేలికైన విషయం కాదు. ఫణికి ఆయన తండ్రికి పేర్ని నాని కుటుంబంతో వ్యాపారలావాదేవీలు ఉన్నాయని చెబుతారు. ఈ కారణంగానే అంత పెద్ద మొత్తాన్ని ఆయన సమకూర్చినట్లు చెబుతున్నారు. ఈ ఫణి కుటుంబానికి టీడీపీ మాజీ ఎంపీ కుటుంబంతోనూ సన్నిహిత సంబంధాలు ఉండటం గమనార్హం. ఈ బంధాల కారణంగానే భారీ ఎత్తున పీడీఎస్ బియ్యాన్ని స్వాహా చేసినా పేర్ని నాని కుటుంబంపై ఈగ కూడా వాలకుండా చూస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ టీడీపీ నాయకుల ఆదేశాలతోనే పోలీసులు, పౌరసరఫరాల శాఖ అధికారులు పేర్నినాని కేసు విషయంలో దూకుడుగా వ్యవహరించలేకపోతున్నారన్నది స్పష్టం.

మరో గోదాములోనూ బియ్యం గల్లంతు?

పేర్ని నాని కుటుంబం రెండు గోదాములను పౌరసరఫరాల శాఖకు అద్దెకు ఇచ్చింది. వాటిలో ఒకటి పేర్ని అత్త పట్టపు సత్యనారాయణమ్మ పేరుతో ఉండగా మరో గోదాము ఆయన సతీమణి పేర్ని జయసుధ పేరుతో ఉంది. ప్రస్తుతం బియ్యం పక్కదారి పట్టింది పేర్ని జయసుధ పేరుతో ఉన్న జేఎస్ గోడౌన్స్ నుంచి. ఇక్కడే సుమారు 243 టన్నుల బియ్యం మాయమైనట్లు అధికారులు చెబుతున్నారు. పేర్ని అత్త పేరుతో ఉన్న సత్య వేర్ హౌసింగ్ నుంచి నవంబరు మొదటి వారంలోనే బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులు తరలించారు. ఆ సమయంలోనూ సుమారు 100 టన్నుల వరకు బియ్యం తగ్గినట్లు తేలినా అధికారులు దాన్ని గుట్టుచప్పుడు కాకుండా ఉంచేసినట్లు తెలుస్తోంది. గోదాము నుంచి బియ్యాన్ని తరలించే సమయంలో బయట నుంచి బియ్యాన్ని తీసుకొచ్చి లెక్క సరిచేసినట్టు చెబుతున్నారు. ఈ రెండు గోదాముల్లో కచ్చితంగా ఎంత బియ్యం తగ్గిందనే విషయం తేలాలంటే వీటిని పౌరసఫరాల శాఖకు అద్దెకు ఇచ్చిన నాటి నుంచి వేబ్రిడ్జి రికార్డులను గోదాములకు వచ్చి వెళ్లిన లారీలు నమోదైన రికార్డులను పరిశీలించాల్సి ఉంటుంది. అయితే మంగళవారం పౌరసరఫరాల శాఖ మంత్రి మనోహర్ మాట్లాడుతూ.. రికార్డులను కూడా ట్యాంపర్ చేసినట్లు పేర్కొన్నారు. ఇదే జరిగితే బియ్యం కుంభకోణం ఏ స్థాయిదనేది నిర్ణయించడం కష్టంగా మారుతుంది. క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ జరిపితేనే బియ్యం ఎంత మేర పక్కదారి పట్టిందనే విషయం వెలుగు చూస్తుంది. క్షేత్రస్థాయిలో సేకరించిన ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ చేసిన తర్వాత ఈ గోదాములకు తీసుకురాకుండానే నేరుగా కాకినాడ పోర్టుకు తరలించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. జరుగుతున్న పరిణామాలను బట్టి వైసీపీ హయాంలో రేషన్ మాఫియాలో పేర్ని నాని కూడా భాగస్వామేనని స్పష్టమవుతోంది.

ఉమ్మడి జిల్లాలో

7 బార్లకు నోటిఫికేషన్

విజయవాడ, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కృష్ణాజిల్లాలో కేటాయించని, వ్యాపారులు మధ్యలో వదిలేసిన ఏడు బార్‌లకు జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. మచిలీపట్నంలో రెండు, పెడనలో ఒకటి, తాడిగడపలో రెండు, విజయవాడలో ఒకటి, తిరువూరు నగర పంచాయతీలో ఒక బార్‌కు దరఖాస్తులను ఆహ్వానించారు. అభ్యర్థులు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో చేసుకోవడానికి ఈ నెల 23 ఆఖరు తేదీగా నిర్ణయించారు. దరఖాస్తు రుసుం రూ.10లక్షలుగా ఉంది. లైసెన్స్ ఫీజు రూ.6.05 లక్షలుగా నిర్ణయించారు. జిల్లా కలెక్టర్ సమక్షంలో 24వ తేదీన ఆన్‌లైన్ బిడ్డింగ్ నిర్వహిస్తారు. హెచ్చుపాటదారుడికి బార్‌ను కేటాయిస్తారు. అయితే కొన్ని బార్‌లకు వైసీపీ ప్రభుత్వం పాట నిర్వహించింది. ఈ బార్‌లకు వచ్చే ఏడాది ఆగస్టు వరకు గడువు ఉంది. కొంతమంది వ్యాపారులు బార్‌లను నడపలేక మధ్యలో వదిలేశారు. వాటితోపాటు కేటాయించకుండా ఉన్న బార్‌లకు అధికారులు తాజాగా నోటిఫికేషన్ విడుదల చేశారు.



ర్యాలీలో గౌతు శిరీష, జోగి రమేశ్ మధ్యలో ఉన్న బెజవాడ హర్ష

లచ్చన్న విగ్రహావిష్కరణలో...

అంతా వారే!

- జనసేన జెండాపై మూత్రం పోసిన బెజవాడ హర్ష
- టీడీపీ వారిని కేసులతో వేధించిన ఆరేపల్లి రాంబాబు
- గన్నవరం టీడీపీ కార్యాలయాన్ని దహనం చేసిన అనగాని రవి
- చంద్రబాబు ఇంటిపై దాడి చేసిన జోగి రమేశ్
- కార్యక్రమానికి ముందు నూజివీడు వైసీపీ నేత ఇంట్లో భేటీ
- జోగి రమేశ్‌తో కొనకళ్ల బ్రదర్స్ సమాలోచనలు

(విజయవాడ - ఆంధ్రజ్యోతి)

నూజివీడులో జరిగిన గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం టీడీపీలో పెనుతుపాను రేపుతోంది. వైసీపీ హయాంలో టీడీపీ నాయకులను బూతులు తిట్టి.. కేసులతో వేధించి.. టీడీపీ కార్యాలయాలపై దాడులు చేసిన వైసీపీ నేతలకు ఈ కార్యక్రమంలో పెద్ద పీట వేయడమే కాకుండా వారితో కలిసి వేదిక పంచుకోవడం తమ్ముళ్ల ఆగ్రహావేశాలకు కారణమైంది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంపై మరిన్ని విషయాలు సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తున్నాయి. ఈ కార్యక్రమం మొత్తం జోగి రమేశ్‌ను టీడీపీలోకి తీసుకొచ్చే ప్రయత్నంగానే ఉందంటూ పలువురు టీడీపీ మద్దతుదారులు దుమ్మెత్తిపోస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో అధిక శాతం వైసీపీ నాయకులు కావడం ఈ ఆరోపణలకు బలం చేకూరుస్తోంది.

టీడీపీ అధినేత చంద్రబాబు ఇంటిపై దాడికి వెళ్లిన జోగి రమేశ్‌తోపాటు గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి చేసి దహనం చేసిన ఘటనలో కీలక సూత్రధారి వైసీపీ నేత వల్లభనేని వంశీ ముఖ్య అనుచరుడు అనగాని రవి, ఎన్నికలకు ముందు జనసేన జెండాపై మూత్రం పోసి జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై బూతులతో విరుచుకుపడిన ఆగిరిపల్లి మండల వైసీపీ నాయకుడు బెజవాడ హర్ష, నూజివీడు మండలంలో టీడీపీని నామరూపాలు లేకుండా చేస్తానంటూ ప్రగల్భాలు పలికి టీడీపీ నాయకులను దొంగ కేసులతో వేధించిన నూజివీడు వైసీపీ నేత ఆరేపల్లి రాంబాబు ఇలా వేదికపై ఉన్నవారంతా కరుడుగట్టిన వైసీపీ నాయకులే కాకుండా ఏదో ఒక సమయంలో టీడీపీపై పరిధిదాటి ప్రవర్తించడం గమనార్హం. పైగా వేదికపై నుంచి జోగి రమేశ్ ప్రసంగిస్తూ వైఎస్ రాజశేఖర్ రెడ్డిని పొగడ్తలతో ముంచెత్తడం టీడీపీ నాయకులను తీవ్ర అసహనానికి గురి చేసింది.

- జనసేన జెండాపై మూత్రం పోసి పవన్ కల్యాణ్‌ను దూషించిన ఘటనలో బెజవాడ హర్షపై ఆగిరిపల్లి పోలీసుస్టేషన్‌లో అప్పట్లో జనసేన కార్యకర్తలు కేసు కూడా నమోదు చేశారు.

మిగతా 6లో..



వీఆర్వోపైకి దూసుకొస్తున్న ట్రాక్టర్

మట్టి మాఫియా

బరితెగింపు

- కొత్తూరు తాడేపల్లిలో పోలవరం కాలువ మట్టి తరలింపు
- ట్రాక్టర్లను అడ్డుకున్న వీఆర్వో, గ్రామస్తులు
- వీఆర్వోపై ట్రాక్టర్ ఎక్కించేందుకు యత్నం
- పక్కకు లాగి ప్రాణాలు కాపాడిన స్థానికులు

విజయవాడ రూరల్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లిలో మట్టి మాఫియా బరి తెగించింది. అర్ధరాత్రి వేళ జేసీబీలతో పోలవరం కాలువ మట్టిని యథేచ్ఛగా తరలిస్తోంది. సమాచారం అందుకున్న వీఆర్వో గ్రామస్తులతో కలిసి అక్రమ రవాణాను అడ్డుకున్నారు. రెచ్చిపోయిన మట్టి మాఫియా వీఆర్వోపై ట్రాక్టర్ ఎక్కించి అడ్డు తొలగించుకునేందుకు యత్నించింది. అక్కడే ఉన్న గ్రామస్తులు పక్కకు లాగడంతో వీఆర్వోకు పెద్ద ప్రమాదమే తప్పింది. వివరాల్లోకి వెళితే... విజయవాడ రూరల్ మండలం కొత్తూరు తాడేపల్లి గ్రామంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పోలవరం మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. వీధుల గుండా ట్రాక్టర్లు వరుసగా వెళ్తుండటంతో గ్రామస్తులు ట్రాక్టర్లను అడ్డుకున్నారు. రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఆర్ఐ వెంటనే వీఆర్వో దుర్గారావును గ్రామానికి పంపించారు. అప్పటికే ట్రాక్టర్లలో మట్టిని తరలిస్తున్న మాఫియా గ్రామస్తులతో ఘర్షణకు దిగి బలవంతంగా ట్రాక్టర్లను తీసుకువెళ్లేందుకు ప్రయత్నించింది. అప్పుడే అక్కడికి చేరుకున్న వీఆర్వో దుర్గారావు ట్రాక్టర్లు తీసుకువెళ్లవద్దని అ డ్డుగా నిలబడి ఆపేందుకు ప్రయత్నం చేశారు. దీం తో ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్‌ను అక్కడే వదిలేసి వెళ్లిపోగా.. నిమిషాల వ్యవధిలోనే మరో 15 మంది అక్కడ కు చేరుకుని వీఆర్వోపై బెదిరింపులకు దిగారు. వీఆర్వో ట్రాక్టర్లను వదిలేందుకు ఒప్పుకోకపోవడం తో వీఆర్వో మీదుగా ట్రాక్టర్‌ను పోనిచ్చేందుకు వేగ ంగా ముందుకు నడిపారు. దీంతో అక్కడే ఉన్న స్థానికులు వీఆర్వోను పక్కకు లాగడంతో పెద్ద ప్రమా దమే తప్పింది. అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు ఘటనా స్థలానికి వచ్చేలోపు జేసీబీలు, ట్రాక్టర్లను మాఫియా ముఠా తీసుకుని వెళ్లిపోయింది. గ్రామంలో మైనింగ్ మాఫియా కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చినుకు.. వణుకు

జిల్లాలో పలు చోట్ల వర్షం

- ఆరబెట్టిన ధాన్యం కాపాడుకునేందుకు అవస్థలు
- నేడు, రేపు కోస్తాతీరం వెంబడి భారీ వర్షాలు
- ఆందోళనలో అన్నదాతలు

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం:



మచిలీపట్నం మార్కెట్ యార్డులో లారీల్లోకి ఎత్తుతున్న ధాన్యం

చినుకులు అన్నదాతకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో మంగళవారం జిల్లాలో అక్కడక్కడ ఒక మోస్తరు వర్షం కురిసింది. దీంతో కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం రాశులను కాపాడుకునేందుకు రైతులు పరుగులు పెట్టారు.

రానున్న నాలుగురోజుల పాటు వర్షాలు

వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల కారణంగా రానున్న నాలుగు రోజులపాటు కోస్తా తీరం వెంబడి వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ మంగళవారం హెచ్చరికలు జారీ చేసింది. బుధ, గురువారాల్లో భారీవర్షం, శుక్ర, శనివారాల్లో ఒకమోస్తరు వర్షం కురుస్తుందని పేర్కొంది. చలికాలం కావడంతో రాత్రి పూట ఉష్ణోగ్రతలు 22 డిగ్రీలకు పడిపోయాయి. పగలు సమయంలోనూ గాలిలో తేమశాతం అధికంగా ఉంటోంది. ఆరబెట్టిన ధాన్యంలో తేమశాతం త్వరితగతిన తగ్గకపోగా మరింతగా అధికమవుతోంది.

ఇప్పటివరకు 2.80 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు

ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఇప్పటివరకు 80వేల హెక్టార్లలో వరి కోతలు పూర్తయ్యాయి. 2.80 లక్షల టన్నుల ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసింది. కృష్ణాజిల్లాతోపాటు ఇతర జిల్లాలకు ధాన్య విక్రయించుకునేందుకు అవకాశం ఇవ్వడంతో రైతులు ధాన్య విక్రయాలను వేగవంతం చేశారు. మరో 1.10 లక్షల టన్నుల ధాన్యం కుప్పలు, పనలపై ఉంది. నాలుగు రోజులపాటు వర్షం కురిస్తే పనలపై ఉన్న పంటను కుప్పలుగా వేసేందుకు ఇబ్బంది అవుతుందని, దీంతో పంట తడిచిపోతుందనే భయం రైతులను వెంటాడుతోంది.

కొనసాగుతున్న దళారుల హవా!

ధాన్యం కొనుగోలులో దళారులు, మిల్లర్ల హవా నేటికీ కొనసాగుతూనే ఉంది. యంత్రాల ద్వారా కోత కోసిన, కుప్ప నూర్పిడి చేసిన ధాన్యం బస్తా ధర రూ.1,400, 1,450 కంటే ఇవ్వబోమని దళారులు, మిల్లర్లు చెబుతున్నారు. దీంతో రైతులు వేరే మిల్లుల వద్దకు ధాన్యం శాంపిళ్లను తీసుకువెళ్లినా అంతే ధర ఇస్తామని చెబుతుండటం గమనార్హం. వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులు తక్కువ ధరకే ధాన్యం విక్రయించేందుకు సంసిద్ధమవుతున్నారు. వాహనాలు అందుబాటులో లేక సంచుల్లోకి ఎత్తిన ధాన్యం ఎక్కడికక్కడే నిలిచిపోయింది. దీంతో ధాన్యం బస్తాలపై పరదాలు కప్పి తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకున్నారు.

ల్యాండ్ పార్సిల్ మ్యాప్‌తో

రివిజనెట్టా!?

- జనవరి నుంచి కొత్త మార్కెట్ విలువలు
- నేటి నుంచి మార్కెట్ విలువల రివిజన్ వర్క్
- ఎంత శాతం పెంచాలో స్పష్టత లేకపోవటంతో సబ్ రిజిస్ట్రార్లలో గందరగోళం
- వైసీపీ ప్రభుత్వంలో గ్రేటర్ విజయవాడ విలీన గ్రామాల్లో 30 శాతం పెంపు
- మళ్లీ ఇప్పుడు పెంచితే ప్రజాగ్రహం తప్పదు!

(ఆంధ్రజ్యోతి-విజయవాడ):

కొత్త సంవత్సరం నుంచి భూముల మార్కెట్ ధర పెరగనుంది. దీనికి సంబంధించి ఉమ్మడి కృష్ణా జిల్లాలో బుధవారం నుంచి రివిజన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఎంత శాతం మేర పెంపుదల చేయాలన్న దానిపై స్పష్టత లేకపోవడం సబ్ రిజిస్ట్రార్లను గందరగోళానికి గురి చేస్తోంది.



భూముల విలువ పెంపునకు సంబంధించి ప్రధాన సమస్యగా ఎల్‌పీఎం(ల్యాండ్ పార్సిల్ మ్యాప్) నంబర్లు కనిపిస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వంలో తలపెట్టిన రీ సర్వేలో భాగంగా భూ యజమానులకు సర్వే నంబర్ల స్థానంలో ఒకే ఎల్‌పీఎం నంబర్ ఇచ్చారు. వెంకటేశ్వరరావు అనే రైతుకు ఒక గ్రామంలో మూడు చోట్ల పది ఎకరాల భూమి ఉందనుకుంటే.. ఆ భూములన్నీ ఒకే ఎల్‌పీఎం పరిధిలోకి వస్తాయి. రీ సర్వే అనేది ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఓ 25 శాతం మేర మాత్రమే జరిగింది. మిగిలిన చోట్ల రీ సర్వే జరగకపోవటం వల్ల సర్వే నంబర్ల ప్రాతిపదికన తీసుకోవటం వల్ల ఎలాంటి వివాదానికి తావులేదు. రీ సర్వే జరిగిన ప్రాంతాలలో ఎల్‌పీఎం నంబర్ల ప్రాతిపదిక రివిజన్ చేస్తే వేర్వేరు చోట్ల ఉన్న భూములన్నింటికీ ఒకే ధర వర్తిస్తుంది. ఇది గందరగోళాన్ని సృష్టిస్తోంది. వెంకటేశ్వరరావుకు విజయవాడ బైపాస్ వెంబడి ఐదు ఎకరాలు, దీనికి దూరంగా మరో మూడు ఎకరాలు, ఇంకో చోట రెండు ఎకరాలు ఉంటే .. అన్నింటికీ ఒకే మార్కెట్ విలువ నిర్ణయమవుతుంది. విజయవాడ బైపాస్ పక్కన ఉన్న భూమికి లోపల ఎక్కడో ఉన్న భూములకు కూడా అదే ధర అంటే.. వివాదంగా మారుతుంది. రీ సర్వేలో భాగంగా ఎల్‌పీఎం నంబర్ల కారణంగా రైతులు భూములు అమ్ముకోలేకపోతున్నారు. వెంకటేశ్వరావు తన 10 ఎకరాల భూమిలో ఐదు ఎకరాలను అమ్మదలిస్తే దానికి సంబంధించి రెవెన్యూలో సబ్ డివిజన్ చేయించుకోవాల్సి ఉంటుంది. అప్పుడు కానీ అమ్ముకోవటానికి కుదరటం లేదు. ఈ సమస్య కారణంగా 2022 నుంచి ఇప్పటి వరకు భారీ స్థాయిలో ఉమ్మడి జిల్లాలో రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయి. ఆదాయం కూడా గణనీయంగా పడిపోయింది. మరి ఇలాంటి పరిస్థితుల్లో ఎల్‌పీఎం నంబర్ల ప్రాతిపదికన మార్కెట్ రేట్లను సవరించడం అంటే సబ్ రిజిస్ట్రార్లకు తలనొప్పిగా మారింది. ప్రజల్లో కూడా గందరగోళానికి తావిచ్చే అవకాశం ఉంది.

గ్రేటర్ విజయవాడ విలీన ప్రాంతాల్లో ఏ విధంగా పెంచాలి ?

వైసీపీ ప్రభుత్వ హయాంలో విజయవాడ గ్రేటర్ విలీన గ్రామాల పరిధిలో అడ్డగోలుగా 30 శాతం వరకు భూముల మార్కెట్ విలువలను పెంచారు. గ్రేటర్ విలీన ప్రతిపాదిత ప్రాంతాల్లో విజయవాడ వెస్ట్ బైపాస్, విజయవాడ ఎయిర్‌పోర్టు, విజయవాడ తూర్పు బైపాస్‌ల పేర్లు చెప్పి అసాధారణంగా 30 శాతం మేర భూముల ధరలను పెంచారు. ఈ కారణంగా అనూహ్యంగా ధరలు పెరిగాయి. మళ్లీ అదే ప్రాంతాల్లో ధరలను పెంచటం ఏ పరిస్థితికి దారి తీస్తుందన్నది వేచి చూడాలి.

రివిజన్ ప్రక్రియ షెడ్యూల్ ఇలా..

మార్కెట్ ధరల సవరింపునకు సంబంధించి బుధవారమే చివరి రోజుగా నిర్దేశించటం జరిగింది. ఉమ్మడి జిల్లాలో సబ్ రిజిస్ట్రార్లందరూ మార్కెట్ వ్యాల్యూ రివిజన్‌ను బుధవారం పూర్తి చేయాలి. గురువారం మార్కెట్ విలువల మిగతా 6లో


కేంద్రమంత్రి జాదవ్ ప్రతాప్‌రావు గణపత్‌రావుకు దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం అందజేస్తున్న ఈవో రామారావు

దుర్గమ్మను దర్శించుకున్న కేంద్ర మంత్రి

వన్‌టౌన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఇంద్రకీలాద్రిపై కనక దుర్గమ్మను కేంద్ర ఆయుష్ (ఆరోగ్య)శాఖ సహాయ మంత్రి జాదవ్ ప్రతాప్‌రావు గణపత్‌రావు మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలు కల్పించి సాదర స్వాగతం పలికారు. దుర్గమ్మ దర్శనానంతరం ఈవో కేఎస్ రామారావు, అర్చకులు అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

ఆర్టీసీ ఉద్యోగుల నైట్ అలవెన్స్‌ల పునరుద్ధరణపై హర్షాతిరేకాలు

బస్‌స్టేషన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : గత వైసీపీ ప్రభుత్వం జారీచేసిన జీవో 114 కారణంగా నిలిచిపోయిన ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్ల నైట్‌అలవెన్స్ చెల్లింపులను తిరిగి పునరుద్ధరించటంతో కార్మికపరిషత్ రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపింది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ అస్పష్టంగా ఉన్న 114 జీవోను అమలు చేయవద్దని డ్రైవర్లు, కండక్టర్లకు నైటవుట్ అలవెన్స్ బకాయిలు చెల్లించాలని అనేక పర్యాయాలు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు ఆర్టీసీ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి డ్రైవర్లు, కండక్టర్లు ఆర్థికంగా నష్టపోతున్న విషయాన్ని వారి దృష్టికి తీసుకువెళ్లినట్టు తెలిపారు. రవాణా మంత్రి రాంప్రసాద్ రెడ్డి చేసిన ప్రయత్నంలో నైట్ అవుట్ అలవెన్సులను పునరుద్ధరణకు ఆదేశాలు రావటం ముదావహమన్నారు. 33 వేలమంది ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనం కలిగించేలా ఆదేశాలు జారీ చేసినందుకు ప్రభుత్వానికి కార్మిక పరిషత్ రాష్ట్ర కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

- నైట్ అలవెన్స్ రూ.150లు ఇచ్చేందుకు జీవో 381ను విడుదల చేసినందుకు ప్రజా రవాణాసంస్థ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదరరావు, ప్రధాన కార్యదర్శి జీవీ నరసయ్యలు ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలిపారు.
- నైట్ అలవెన్స్‌ల అమలుకు ప్రభుత్వం ఆమోదం తెలపటం హర్షణీయమని ప్రజా రవాణ సంస్థ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీవీ రమణారెడ్డి, వై.శ్రీనివాసరావులు తెలిపారు. ముఖ్యమంత్రికి, రవాణా మంత్రికి, ఆర్థిక శాఖ అధికారులకు, ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.


సీపీఎం జిల్లా కమిటీతో రాష్ట్ర నేతలు ఉమామహేశ్వరరావు, వెంకటేశ్వరరావు, బాబూరావు తదితరులు

సీపీఎం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

- జిల్లా కార్యదర్శిగా వై.నరసింహారావు

చల్లపల్లి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లిలో జరుగుతున్న సీపీఎం కృష్ణాజిల్లా 25వ మహాసభలు మంగళవారంతో ముగిశాయి. స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో జరిగిన మహాసభల్లో 21మందితో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా నరసింహారావు, సభ్యులుగా కళ్లం వెంకటేశ్వరరావు, మాదాల వెంకటేశ్వరరావు, వి.జ్యోతి, కె.శివనాగేంద్రం, టీవీ లక్ష్మణస్వామి, పంచకర్ల రంగారావు, పి.పవన్‌కుమార్, బి.సుబ్రహ్మణ్యం, యద్దనపూడి మధు, శీలం నారాయణరావు, ఆర్సిరెడ్డి, బేతా శ్రీనివాసరెడ్డి, మల్లంపల్లి ఆంజనేయులు, మాజేటి శ్రీనివాసరావు, చీకటి రాజేష్, యు.త్రిమూర్తులు, టి.నరేష్, పి.ధనశ్రీ, షేక్ ఖాసిం, అజ్మీర వెంకటేశ్వరరావులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నేతలు వి.ఉమామహేశ్వరరావు, వై.వెంకటేశ్వరరావు, సీహెచ్ బాబూరావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీసీ చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ

చివరి భూములకూ నీరిచ్చేందుకు కృషి

- డీసీ అధ్యక్షుడు ఆళ్ల గోపాలకృష్ణ

హనుమాన్‌జంక్షన్ రూరల్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద ఆయకట్టు చివరి భూములకూ సాగునీరందేలా కృషి చేస్తానని డీసీ(డిస్ట్రిబ్యూటరీ కమిటీ) చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ అన్నారు. రంగన్నగూడెం సర్పంచ్ కసుకుర్తి రంగామణి, టీడీపీ మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, బాపులపాడు డీసీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్న రైతులకు, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాలువ చివరి భూములకు సాగునీరు సకాలంలో అందించేలా కృషి చేస్తానని ఆళ్ల తెలిపారు. సాగునీటిరంగంలో దశాబ్దాలుగా సేవలందిస్తున్న ఆళ్ల గోపాలకృష్ణకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్‌గా అవకాశమివ్వాలని దయాల రాజేశ్వరరావు కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కసుకుర్తి రంగామణి, తెలుగురైతు రాష్ట్ర నాయకుడు గుండపనేని ఉమావరప్రసాద్, మండల కార్యదర్శి పుట్టా సురేష్, ఎంపీటీసీ పుసులూరి లక్ష్మీనారాయణ, మొవ్వా వేణుగోపాల్, మండాది రవీంద్ర, గోపి, తుమ్మల దశరధరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లి ఎస్సీ సొసైటీ సీ క్లాస్ భూముల్లో సర్వే

- గతంలో అభ్యంతరం తెలిపిన రైతులు

తోట్లవల్లూరు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : రెవెన్యూ, మైనింగ్, జలవనరులు, గ్రౌండ్ వాటర్, అగ్రికల్చర్ శాఖల అధికారులు మంగళవారం దేవరపల్లి ఎస్సీ సొసైటీ భూముల్లో గుట్టుచప్పుడు కాకుండా సర్వే నిర్వహించారు. ఈ భూముల్లో బుసక తవ్వకాల కోసం మచిలీపట్నంకు చెందిన ప్రైవేటు వ్యక్తి గతంలో దరఖాస్తు చేయటం, అతని వెనుక మండలంలో టీడీపీ నేత హత్య కేసులో ప్రధాన నిందితుడు ఉండటం గతంలో వివాదాస్పదమైంది. నేర చరిత్ర కలిగిన వైసీపీ నేతకు కొందరు టీడీపీ నేతలు జత కలిసి ఎస్సీ సొసైటీ సభ్యులకు నగదు పంపిణీ చేయటాన్ని వ్యతిరేకిస్తూ సొసైటీ సభ్యులు గత నెల 17న తహసీల్దార్ కుసుమకుమారిని కలిసి అర్జీ ఇచ్చారు. ఉన్నతాధికారులకు రిజిస్టర్ పోస్టులు పంపారు. దీంతో సొసైటీ భూముల్లో బుసక, ఇసుక తవ్వకాలకు జీవో 59 ప్రకారం అవకాశం లేదని, సొసైటీ భూములు సీ క్లాస్ కిందకు వస్తాయని, అనుమతులు ఇచ్చేదిలేదని తహసీల్దార్ కుసుమకుమారి విలేకరులకు చెప్పారు. నెలరోజులుగా ఈ ఫైలు పెండింగ్‌లో పెట్టి మంగళవారం గుట్టుగా అధికారులు దేవరపల్లి లంక సొసైటీ భూముల్లో సర్వే చేయటంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

ఉత్తేజపరచిన గరికపాటి ప్రవచనాలు

వత్సవాయి : లింగాల గ్రామం మునేటి తీరాన గంగాపార్వతిసమేత రామలింగేశ్వర స్వామి ఆలయ ఆవరణలో సోమవారం రాత్రి ఆలయ వ్యవస్థాపకులు తొండెపు దరరథ జనర్ధాన్ ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత సహస్రావధాని బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు ఆధ్యాత్మిక ప్రవచనాల కార్యక్రమం ప్రేక్షకులను ఉత్తేజ పరిచింది.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఘనస్వాగతం

- విమానాశ్రయంలో పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికిన గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం తదితరులు

గన్నవరం, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. గుంటూరు జిల్లా మంగళగిరిలో ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) తొలి స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో మంగళవారం ఉదయం 11.14 గంటలకు ఆమె విమానాశ్రయానికి వచ్చారు. రాష్ట్రపతికి గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్, డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు, కమాండింగ్ ఆఫీసర్ 22 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ లెఫ్టినెంట్ కల్నల్ జె.మహేష్, కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ ఆర్.గంగాధరరావులు పూలబొకేలు ఇచ్చి రాష్ట్రపతికి స్వాగతం పలికారు. అనంతరం 11.30 గంటలకు రోడ్డు మార్గాన మంగళగిరి వెళ్లారు.


విమానాశ్రయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పూలబొకే ఇస్తూ స్వాగతం పలుకుతున్న గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

రాష్ట్రపతికి వీడ్కోలు..

మంగళగిరి ఎయిమ్స్‌కు వెళ్లిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మధ్యాహ్నం విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఇక్కడి


అభివాదం చేస్తున్న ద్రౌపది ముర్ము

నుంచి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌కు బయలుదేరి వెళ్లారు. గవర్నర్ అబ్దుల్ నజీర్, గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్, డీజీపీ ద్వారక తిరుమలరావు, కమాండింగ్ ఆఫీసర్ 22 ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ లెఫ్టినెంట్ కల్నల్ జె.మహేష్, కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ ఆర్.గంగాధరరావులు వీడ్కోలు పలకగా రాష్ట్రపతి అందరికి అభివాదం చేశారు.

భారీ బందోబస్తు ఏర్పాటు..

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాక సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. విమానాశ్రయం చుట్టు పక్కల పోలీసు పహారాతో తనిఖీలు నిర్వహించారు. 539 మంది బందోబస్తులో పాల్గొన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. రాష్ట్రపతి మంగళగిరి వెళ్లి వచ్చే సమయంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించటంతో ప్రయాణికులు కొంద ఇబ్బంది పడ్డారు.


మావోయిస్టు నేత మోహనరావుకు నివాళులర్పిస్తున్న కుటుంబసభ్యులు

ఐదుగుళ్లపల్లిలో మోహనరావు అంత్యక్రియలు పూర్తి

గూడూరు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మావోయిస్టు నేత కార్తీక్‌దాదా అలియాస్ పృథ్వీమోహనరావు అంత్యక్రియలు మంగళవారం కృష్ణా జిల్లా గూడూరు మండలం ఐదుగుళ్లపల్లిలో జరిగాయి. ఈనెల 11న ఒడిసా ఎన్‌కౌంటర్‌లో మరణించిన పృథ్వీమోహనరావు మృతదేహాన్ని స్వగ్రామం ఐదుగుళ్లపల్లి తీసుకువచ్చారు. 40 సంవత్సరాల క్రితం గ్రామం నుంచి వెళ్లిపోయిన మోహనరావు నిర్జీవంగా రావడంతో గ్రామస్థులు, బంధుమిత్రులు వందలాదిగా తరలివచ్చి ఘనంగా నివాళులర్పించారు. చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అమరుల బంధుమిత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బొమ్మిడి అంజమ్మ, విప్లవ రచయితల సంఘం కార్యదర్శి అరసవిల్లి కృష్ణ, పౌరహక్కుల సంఘం అధ్యక్షులు చిలక చంద్రశేఖర్, దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం అధ్యక్షుడు వై.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, 65 సంవత్సరాల వృద్ధాప్యంలో చిత్రహింసలు పెట్టి బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని ఆరోపించారు. సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి బాధ్యులపై 302 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కె.పుష్పలత జ్యోతి, పాణి (విరసం), రవిచంద్ర (ప్రజాసంఘం) క్రాంతి కుమార్ (పిడిఎం) తదితరులు నివాళులర్పించారు. పోలీసులు తమ తండ్రి ఆచూకీ తెలపాలని వేధించేవారని, వృద్ధాప్యంలో బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని కుమార్తె జ్యోతి భారతి అన్నారు. మృతదేహాన్ని అప్పగించడంలో పోలీసులు దురుసుగా ప్రవర్తించారని బావమరిది బాలశేఖర్ ఆరోపించారు.

సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెట్టండి

- విస్తృత ప్రయోజనాలతో ముడిపడిన పనులు సత్వరం పూర్తిచేయాలి
- అభివృద్ధిలో జిల్లాను నెం.1గా నిలపాలి
- డీఆర్సీ సమీక్షా సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ



కృష్ణలంక, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : జిల్లా ఇన్‌చార్జిమంత్రి మార్గనిర్దేశం, ప్రజాప్రతినిధుల సహకారంతో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఎన్టీఆర్ జిల్లాను నెం.1గా నిలిపేందుకు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. జిల్లా సమీక్షా కమిటీ (డీఆర్సీ) సమావేశంలో చర్చకు వచ్చిన, నిర్ణయం తీసుకొన్న వివిధ అంశాల కార్యాచరణపై ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నవంబరు 30న విజయవాడలోని ఇరిగేషన్ కాంపౌండ్‌లోని రైతు శిక్షణ కేంద్రంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో 34 శాఖల పరిధిలోని అభివృద్ధి పనులు, కార్యక్రమాలపై సమీక్షించారు. సమీక్షా సమావేశంలో ప్రజాప్రతినిధులు వివిధ అంశాలను లేవనెత్తారు. వ్యవసాయ, అనుబంధ రంగాల శాఖలతో పాటు మార్కెటింగ్, పర్యాటకం, ఏపీసీపీడీసీఎల్, గృహ నిర్మాణం, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలు తదితర శాఖల వారీగా చర్చించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల ఆదాయంలో 20 శాతం మొత్తంతో లింకు రోడ్ల అభివృద్ధి, రైతుల నుంచి సేకరించిన పత్తిని జిన్నింగ్ మిల్లులకు తరలింపు ఏర్పాట్లు, రైతు బజార్ల ప్రక్షాళన, పంట నష్టాలకు సంబంధించి కౌలు రైతులకు పరిహారం, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై)పై రైతులకు అవగాహన, తుమ్మలపాలెం, ఎత్తిపోతలకు అంతరాయం లేని విద్యుత్ సరఫరా, పోలంపల్లి ప్రాజెక్టు మరమ్మతు పనులు, అమృత్ పథకం, జల్ జీవన్ మిషన్ పనుల సమగ్ర ప్రాజెక్ట్ నివేదికల రూపకల్పన, చిన్న నీటి వనరుల అభివృద్ధి, పర్యాటక అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. డీఆర్‌సీలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలకు సంబంధించిన పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షించనున్నట్టు తెలిపారు. విస్తృత ప్రజాప్రయోజనాలతో ముడిపడిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేందుకు కృషి చేయాలని, అవసరమైన వాటికి ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో సీపీవో వై.శ్రీలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

టూరిజం హబ్‌గా జిల్లా..

ట్యాక్సీ యజమానులకు ప్రత్యేక పర్యాటక ప్యాకేజీ : కలెక్టర్

కృష్ణలంక, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : పర్యాటకులను మరింతగా ఆకర్షించేలా పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేసి జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటునట్టు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ట్యాక్సీ యజమానులు, డ్రైవర్లకు ఉపాధి కల్పించేలా ప్రత్యేక పర్యాటక ప్యాకేజీని అమలు చేసేలా ఆలోచన చేస్తున్నామని త్వరలో హోటల్, వాహన యజమానులు, దేవదాయ, రవాణాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి ప్యాకేజీని అమలులోకి తీసుకువచ్చేలా కృషిచేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పర్యాటకులను ఆకర్షించి పర్యాటక కేంద్రాలను సందర్శించేలా ప్యాకేజీని అమలు చేసేందుకు మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ, కలెక్టరేట్‌లో ట్యాక్సీ యజమానులు, డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గాంధీ హిల్, ఇంద్రకీలాద్రి, భవానీ ద్వీపం, కొండపల్లి బొమ్మల తయారీ కేంద్రం, కొండపల్లి ఖిల్లా, పెనుగంచిప్రోలు తిరుపతమ్మ ఆలయం, వేదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆలయం, ముక్త్యాల ముక్తేశ్వరస్వామి ఆలయం పురాతన కోట, కోటి లింగాల క్షేత్రం, తిరుమలగిరి వెంకటేశ్వర స్వామి ఆలయం వంటి ప్రముఖ పర్యాటక కేంద్రాలతో పాటు సమీపంలోని అమరావతి ఆలయం బౌద్ధ స్తూపం, రాష్ట్ర సచివాలయం, ఉండవల్లి గుహలు పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టూరిజానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.

ట్యాక్సీ యజమానులు, డ్రైవర్లకు ప్రత్యేక ప్యాకేజీ నగరానికి చెందిన ట్యాక్సీ యజమానులు డ్రైవర్లకు ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు పర్యాటకుల సౌలభ్యం కోసం టూరిజం ప్రత్యేక ప్యాకేజీని అమలు చేయాలని ఆలోచన చేస్తున్నామన్నారు. ఇందుకోసం త్వరలో హోటల్ యజమానులు, ట్యాక్సీ యజమానులు డ్రైవర్లు, రవాణా, దేవదాయ అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. టూరిజం ప్యాకేజీ ద్వారా పర్యాటకులను తీసుకువెళ్లేందుకు ముందుకు వచ్చే ట్యాక్సీ యజమానుల అంగీకారంతో వారి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఒకటి, రెండు, మూడు రోజుల పర్యటన కింద పర్యాటక కేంద్రాలను ఎంపిక చేసి ధర నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. పర్యాటక కేంద్రాల వద్ద గైడ్‌లను నియమించి వాటి విశిష్టతను పర్యాటకులకు వివరించేలా చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. టూరిజం ప్యాకేజీల వలన ట్యాక్సీ డ్రైవర్లకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని ప్రభుత్వపరంగా సహకారం అందిస్తామని పర్యాటక కేంద్రాలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. టూరిజం ప్యాకేజీలో పాల్గొనే ట్రాక్సీడ్రైవర్లకు ప్రత్యేక డ్రెస్ కోడ్‌ను నిర్ధరిస్తామన్నారు. ట్యాక్సీ యజమానులు టూరిజం ప్యాకేజీలో పాల్గొనాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. సమావేశంలో రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అలీ, జిల్లా టూరిజం అధికారి ఎ.శిల్ప, వివిధ ప్రాంతాలకు చెందిన ట్యాక్సీ యజమానులు కె.శ్రీనివాసరెడ్డి, యార్లగడ్డ సుధాకర్, ఎం.సుబ్రమణ్యం, బి.బాబురావు, ఎల్.రాంబాబు, ఎస్‌కే బాషా, కె.రమణకుమార్, సీహెచ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి నేతల్లో సాగునీటి కలకలం!

- సాగునీటి సంఘాల డీసీల ఎంపికపై పలువురి అసంతృప్తి
- రెండ్రోజులుగా వాడి వేడిగా చర్చలు
- తగిన గుర్తింపు దక్కకపోవడంతో కినుక

అవనిగడ్డ, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలు కూటమి పార్టీల నడుమ రాజకీయ కలకలం రేకెత్తించాయి. నియోజకవర్గంలో మొత్తం నాలుగు డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉండగా, రెండు డీసీలను టీడీపీ, రెండు డీసీలను జనసేన పార్టీ తీసుకోవాలని ఇరుపార్టీల నేతలు అంగీకారానికి రాగా, శ్రీకాకుళం, చల్లపల్లి డీసీల ఎన్నిక, ఉపాధ్యక్షుడి ఎన్నిక సజావుగా సాగినప్పటికీ నాగాయలంక, కోడూరు మండలాలకు సంబంధించిన ఎన్నిక సందర్భంగా చోటు చేసుకున్న పరిణామాలు ఇరుపార్టీల్లోనూ తీవ్ర అసంతృప్తి రేపాయి. నాగాయలంక, కోడూరు డీసీ అధ్యక్ష పదవి జనసేన పార్టీకి కేటాయించగా, కోడూరు మండలం నుంచి టీడీపీకి చెందిన వ్యక్తిని జనసేనలోకి చేర్చుకుని డీసీ చైర్మన్‌గా ఎన్నిక చేయటం పట్ల ఆ పార్టీ నేతలు బాహటంగా విమర్శిస్తున్నారు. నాగాయలంక డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఉపాధ్యక్ష ఎన్నిక విషయంలో టీడీపీ, జనసేన నియోజకవర్గ అగ్రనాయకత్వాల నడుమ వివాదాన్ని రేకెత్తించింది. ఉపాధ్యక్ష పదవిని అవనిగడ్డ మండలానికి కేటాయించాలని తెలుగుదేశం పార్టీ కోరగా, తెలుగుదేశం, జనసేన పార్టీల నేతల నడుమ సోమవారం వాడివేడిగా చర్చలు నడిచాయి. నాగాయలంక మండలం నుంచి మత్స్యకార సామాజిక వర్గానికి ఇవ్వాలని ఇరుపార్టీలు నిర్ణయం తీసుకోవటంతో ఎన్నిక సజావుగా సాగింది. కోడూరు మండల టీడీపీ అధ్యక్షుడు బండే శ్రీనివాసరావు సమీప బంధువుకు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఉపాధ్యక్ష పదవి ఇవ్వాలని అక్కడి నేతలు కోరగా, ఆ నిర్ణయాన్ని నియోజకవర్గ కూటమి నేతలు ఆమోదించకపోవటంతో అవనిగడ్డ


శ్రీకాకుళం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ భానుప్రకాష్‌ను అభినందిస్తున్న నియోజకవర్గ టీడీపీ పరిశీలకులు కనపర్తి

మండలానికి చెందిన బచ్చు రఘునాథ్‌కు అప్పగించారు.

టీడీపీ నేతలకు జనసేన కండువాలు

కప్పటంపై అభ్యంతరం

సాగునీటి సంఘాల ఎన్నికల సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నేతలను జనసేన పార్టీలో చేర్చుకుని సాగునీటి సంఘాలకు నియమించటం పట్ల తెలుగుదేశం పార్టీ నాయకత్వం నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. నాగాయలంక, కోడూరు, మోపిదేవి మండలాల నుంచి పలువురు టీడీపీ నేతలను సోమవారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ జనసేన పార్టీలోకి చేర్చుకోవటం పట్ల టీడీపీ శ్రేణులు అభ్యంతరం వ్యక్తం చేసి ఈ విషయమై రాష్ట్ర నాయకత్వానికి ఫిర్యాదు చేసినట్టు సమాచారం.

అందరికీ అవకాశాలు వస్తాయి : కనపర్తి

సాగునీటి సంఘాల ఎన్నికల్లో అవకాశంరాని వారికి త్వరలో మంచి అవకాశాలు లభిస్తాయని, ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో జరిగిన అన్ని నీటి సంఘాల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. టీడీపీ తరఫున ఎన్నికైన డీసీ ఎన్నికల ముందురోజు జనసేన పార్టీలో చేరిన విషయమై ఆయన స్పందిస్తూ ఎన్నికలకు ముందు వారు పార్టీ మారి ఉంటే బాగుండేదని, పొత్తు ధర్మం ప్రకారం తెలుగుదేశం నుంచి జనసేనకు, జనసేన నుంచి తెలుగుదేశం పార్టీలోకి మార కూడదని, దానికి బాధ్యత గల వ్యక్తులు ప్రోత్సహించరాదని, ఇరుపార్టీలు నిర్ణయించుకున్నాయని కనపర్తి తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ మార్పుల పట్ల నేతలు బాహాటంగా అసంతృప్తిని తెలియపర్చలేకపోయినప్పటికీ ఆగ్రహంగా ఉన్న మాట వాస్తవమని, ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని కనపర్తి తెలిపారు.

లచ్చన్న విగ్రహావిష్కరణలో.. అంతా వారే!

(5వ పేజీ తరువాయి)

- గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన ఘటనలో కొద్ది రోజుల క్రితం గన్నవరం ఎంపీపీ, వైసీపీ నేత అనగాని రవిని అరెస్టు చేసి జైలుకు పంపారు. ఆ తర్వాత ఆయన బెయిల్‌పై విడుదలయ్యారు. వైసీపీ హయాంలో వంశీ అండ చూసుకుని టీడీపీ నాయకులను బెదిరించడం దాడులు చేయడం ఈయనకు నిత్యకృత్యాలుగా ఉండేవి.
- జోగి రమేశ్ మంత్రి పదవి కోసం ఏకంగా చంద్రబాబు ఇంటిపైనే దాడికి యత్నించారు. చంద్రబాబును లోకేశ్‌ను బూతులు తిట్టని రోజు ఉండేది కాదు.
- ఆరేపల్లి రాంబాబు నూజివీడులో టీడీపీని భూస్థాపితం చేస్తానని పంతం పట్టారు. టీడీపీ నాయకులను కేసులు పెట్టి వేధింపులకు గురి చేశారు.

ఇలాంటి వైసీపీ నాయకులతో కలిసి టీడీపీ మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే గౌతు శిరీష, ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్ కొనకళ్ల నారాయణ వేదిక పంచుకోవడం టీడీపీ శ్రేణుల్లో ఆగ్రహావేశాలకు కారణమవుతోంది.

కార్యక్రమానికి ముందు వైసీపీ నేత ఇంట్లోనే భేటీ

విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముందు నూజివీడు వైసీపీ నేత మారగాని నారాయణ ఇంట్లో గౌతు శిరీషతోపాటు కొనకళ్ల నారాయణ, కొనకళ్ల బుల్లయ్య జోగి రమేశ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జోగి రమేశ్ తనయుడిపై ఉన్న అగ్రి గోల్డ్ కేసు చర్చకు వచ్చినట్టు సమాచారం. కేసుల రగడ నుంచి తనను బయటవేయాలని ఆయన టీడీపీ నేతలను కోరినట్టు సమాచారం. ఆదివారం మధ్యాహ్నం బెజవాడ హర్ష ఇంట్లో నాయకులందరూ భోజనాలు చేశారు. ఆ సందర్భంలో అనగాని రవి తనపై కేసులు పెట్టి జైలుకు పంపారని, ఏదో విధంగా తనను బయటపడేయాలని నాయకులను కోరగా, జోగి రమేశ్ జోక్యం చేసుకుని జైలుకు వెళితే నీవు కూడా గౌతు లచ్చన్న అంత గొప్ప నాయకుడివి అవుతావంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై అక్కడున్న నాయకులే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్టు సమాచారం.

రేషన్ డీలర్ల ఎంపిక పరీక్ష వాయిదా

మొగల్రాజపురం : విజయవాడ డివిజన్ పరిధిలో పాత, కొత్త రేషన్ డిపోలకు డీలర్ల నియామక పరీక్షను వాయిదా వేస్తున్నట్టు విజయవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి సతీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22న వన్‌టౌన్ కేబీఎన్ కళాశాలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తామని, అర్హత సాధించిన వారికి నిబంధనల మేరకు ఈనెల 27, 28 తేదిల్లో ఇంటర్వ్యూ ఉంటుందని పేర్కొన్నారు.

రేపు ఉమ్మడి కృష్ణా ఫెన్సింగ్ క్రీడాకారులు హాజరుకండి

విజయవాడ స్పోర్ట్సు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కృష్ణాజిల్లా ఫెన్సింగ్ క్రీడాకారులు ఆన్‌లైన్ ఎన్‌రోల్‌మెంట్ కోసం గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ వద్ద సాయిబాబా గుడి ఎదురుగా ఉన్న శ్రీనివాస గ్రావిటీ జూనియర్ కళాశాల వద్ద 19న సాయంత్రం 3 గంటలకు ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా గుర్తింపుకార్డుతో రావాలని జిల్లా కార్యదర్శి నాగం సతీష్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 నుంచి విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ ఫెన్సింగ్ చాంప్‌కు పంపుతామన్నారు. ఇతర వివరాలకు 9553528888 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

ఎల్‌పీఎంతో రివిజనెట్టా!?

(5వ పేజీ తరువాయి)

నిర్ణయ కమిటీల నుంచి అనుమతులు తీసుకోవాలి. 20వ తేదీన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో మార్కెట్ విలువ రివిజన్స్‌ను అందుబాటులో ఉంచాలి. అభ్యంతరాలు స్వీకరించాలి. 22వ తేదీన డేటా ఎంట్రీ పూర్తి చేయటంతో పాటు, ఫామ్-1 నుంచి 4 వరకు చెక్‌లిస్టను పరిశీలించాల్సి ఉంటుంది. 24వ తేదీన అభ్యంతరాలు, సూచలను సమర్పించాల్సి ఉంటుంది. 26వ తేదీన అభ్యంతరాల పరిష్కారం చేపట్టాల్సి ఉంది. 27వ తేదీన మార్కెట్ వ్యాల్యూ రివిజన్ కమిటీ నుంచి తుది అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. జనవరి 1 నుంచి కొత్త మార్కెట్ విలువలు అమల్లోకి వస్తాయి.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	108,116, 127
చికెన్ విత్ స్కిన్	202
చికెన్ స్కిన్‌లెస్	212

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 610

అభయాంజనేయ స్వామికి ఘనంగా అభిషేకాలు

హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నారు.ఆలయ ఈవో కె.శ్రీనివాస్ పర్యవేక్షణలో అర్చకులు మారవల్లి సీతారామానుజాచార్యులు, శ్రీనివాసాచార్యులు, రామాచార్యులు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జంక్షన్‌కు చెందిన కొటికలపూడి బాలరాజు 200 మందికి అన్నప్రసాద వితరణ చేశారు.



కొసరాజు రాంబాబు, జేవీబీ కుమార్‌లను సత్కరిస్తున్న టీడీపీ నేతలు



ఎన్నిక పత్రాన్ని స్వీకరిస్తున్న ఆళ్ల గోపాలకృష్ణారావు



ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఎన్నికల అధికారి ఎండీ హాజీబేగ్

డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక ఏకగ్రీవం

● ఏకగ్రీవంగా ఎన్నికైన వారిని అభినందించిన టీడీపీ నాయకులు

గన్నవరం, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కేసరపల్లి ఏలూరు కాలువ డిస్ట్రిబ్యూటరీ కమిటీ-1 ఏకగ్రీవంగా ఎన్నికైంది. మంగళవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో డీసీ ఎన్నిక జరిగింది. ఎన్నికల అధికారిగా వయోజన విద్య కృష్ణాజిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఎండీ హజీబేగ్, మచిలీపట్నం డ్రెయినేజీ సెక్షన్-2 అసిస్టెంట్ ఎగ్జిక్యూట్ ఇంజనీర్ ఎండీ నజ్మా రాణి సహాయక ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఏలూరు కాలువ డిస్ట్రిబ్యూటరి కమిటీ-1 అధ్యక్షుడిగా కొసరాజు రాంబాబు(రాము), ఉపాధ్యక్షుడిగా జాస్తి విజయభూషణ్‌కుమార్(బుజ్జి) లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. వీరిని టీడీపీ నాయకులు గొంది నరేంద్ర, బొప్పిడి దొరబాబు, ముద్రబోయిన శ్రీనివాసరావు, వడ్లమూడి సుబ్బారావు, జనసేన నాయకుడు చిమట రవివర్మ, బీజేపీ నాయకులు చంద్రశేఖరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పూలమాలలతో సత్కరించారు.

కంకిపాడు: కంకిపాడు, తెన్నేరు డిస్ట్రిబ్యూటరీ కమిటి అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక ఏకగ్రీవం అయ్యాయి. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికలు జరిగాయి. కంకిపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడిగా ఈడుపుగల్లు సాగు నీటి సంఘం అధ్యక్షుడు దేవినేని రత్నభూషణ్, ఉపాధ్యక్షుడిగా పెనమకూరు సాగు నీటి సంఘం అధ్యక్షుడు రామినేని వెంకటరామారావు ఎన్నికయ్యారు. తెన్నేరు డిస్ట్రిబ్యూటరి కమిటీ అధ్యక్షుడిగా తెన్నేరు సాగు నీటి సంఘం అధ్యక్షుడు యార్లగడ్డ రాజారావు, ఉపాధ్యక్షుడిగా కోయిగరపాడు సాగునీటి సంఘం అధ్యక్షుడు తోట సాంబశివరావులు ఎన్నికయ్యారు. ఎన్నికల ముఖ్యఅతిథిగా తహసీల్దార్ భవన్నారాయణ వ్యవహరించగా కంకిపాడు కమిటీ ఎన్నికల అధికారిగా డి. విజయ వర్ధనరావు, తెన్నేరు కమిటీ ఎన్నికల అధికారిగా ఎన్.సీ.హెచ్ నరసింహులు వ్యవహరించారు.

రైతులకు అందుబాటులో ఉండండి

-మాజీ ఎంపీపీ దేవినేని

కంకిపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు దేవినేని రత్నభూషణ్, ఉపాధ్యక్షుడు వెంకట రామారావు, తెన్నేరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు యార్లగడ్డ రాజారావు, ఉపాధ్యక్షుడు తోట సాంబశివరావులను మాజీ ఎంపీపీ దేవినేని రాజా అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి పందిపాటి సుధాకర్, సీహెచ్‌సీ సభ్యులు గరికిపాటి రవికిషోర్, మన్నే వాసు, నీటి సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ఎడమ కాలువ పరిధిలోని బాపులపాడు డీసీ(నెం13) చైర్మన్‌గా రంగన్నగూడెం నీటి వినియోగదారుల సంఘం(నెం79) అధ్యక్షుడు ఆళ్ల వెంకటగోపాలకృష్ణారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డీసీ ఉపాధ్యక్షుడిగా ఈదులగూడెం నీటి సంఘం(నెం75) అధ్యక్షుడు గంపా చిన్నపంగిడేశ్వరరావు ఎంపికయ్యారు. టిడ్కో జిల్లా పీడీ బి.చిన్నోడు ఆధ్వర్యంలో మంగళవారం బాపులపాడు మండల పరిషత్ కార్యాలయంలో డీసీ ఎన్నిక నిర్వహించారు. బాపులపాడు డీసీ చైర్మన్‌గా ఆళ్ల ఎన్నిక కావడం ఇది నాల్గవ సారి. ఎంపిక ధ్రువపత్రాన్ని ఎన్నికల అధికారి చిన్నోడు అందించి అభినందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.నాగభూషణం, నీటి సంఘాల అధ్యక్షులు తమ్మిశెట్టి రాంబాబు,గోళ్ల గోపి, కడియాల శ్రీనివాసరావు, మద్దినేని కోటేశ్వరరావు, టీడీపీ మండల కార్యదర్శి పుట్టా సురేష్, రంగన్నగూడెం, చొప్పెర మెట్ల సర్పంచ్‌లు, స్థానిక టీడీపీ నాయుకులు పాల్గొన్నారు. నూతన పాలక వర్గానికి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. కాకులపాడు డీసీ చైర్మన్‌గా ఎన్నికైన కొమ్మారెడ్డి రాజేష్, మడిచర్ల డీసీ చైర్మన్‌గా ఎన్నికైన దేవినేని సత్యనారాయణలకు మండల టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా

గన్నవరంకు గోదావరి జలాలు: ఆళ్ల

చింతలపూడి ఎత్తిపోతల పథకం ద్వారా గన్నవరంకు గోదావరి జలాలు తీసుకురావడానికి కృషి చేస్తానని బాపులపాడు డీసీ చైర్మన్‌గా ఎన్నికైన ఆళ్ల గోపాలకృష్ణారావు తెలిపారు. డీసీ చైర్మన్‌గా ఎన్నికైన అనంతరం స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయాన్ని దర్శనం చేసుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. ఆళ్ల మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశకత్వంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సహకారంతో డీసీ అభివృద్ధికి కృషి చేస్తూ రైతులకు సాగు నీటిని అందించే విషయంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడానికి పనిచేస్తానని తెలిపారు.

గన్నవరం, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్టు (ఎన్ఎస్‌పీ) ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలోని నున్న డిస్ట్రిబ్యూటరీ కమిటీ (డీసీ-11) అధ్యక్షుడిగా విజయవాడ రూరల్ మండలం నున్న నీటి సంఘం అధ్యక్షుడు పామర్తి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం బొద్దనపల్లి నీటి సంఘం అధ్యక్షుడు ఉప్పు వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం గన్నవరం తహసీల్దారు కార్యాలయంలో దీనికి ఎన్నిక జరుగగా వయోజన విద్య జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఎండీ హాజీబేగ్ ఎన్నికల అధికారిగా, మచిలీపట్నం డ్రెయినేజీ సెక్షన్-2 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎండీ నజ్మారాణి, సహాయ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. అనంతరం ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రాలను అధ్యక్ష, ఉపాధ్యక్షులకు అందజేశారు.

శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆశీస్సులతో తొలిసారిగా ఏర్పాటైన ఎన్ఎస్‌పీ నున్న డీసీ-11 అధ్యక్షుడిగా ఎన్నిక కావటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇందుకు మిగిలిన 4 సంఘాల అధ్యక్షులు తనకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ నున్న అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి మాధు శివరామ ప్రసాద్, శోభనాపురం సర్పంచ్ వేణు, బీజేపీ నాయకుడు నాదెండ్ల మోహన్ అభినందించారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్: రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల రెండవ అంచెలో భాగంగా మంగళవారం డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికల్లో అధ్యక్ష పదవులను టీడీపీ కైవసం చేసుకుంది. కృష్ణాజిల్లాలోని కాకులపాడు డీసీ చైర్మన్‌గా తిప్పనగుంటకు చెందిన కొమ్మారెడ్డి రాజేష్, రంగన్నగూడెంకు చెందిన ఆళ్ల గోపాలకృష్ణతో పాటు ఏలూరు జిల్లా పెదపాడు మండల డీసీని మడిచర్లకు చెందిన దేవినేని సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బాపులపాడు మండల గ్రామీణ ప్రాంతాల్లో 3డీసీ చైర్మన్లు టీడీపీకి రావడం పట్ల మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచనలతో ఆయకట్టు రైతులకు సకాలంలో సాగునీరందించడంతో పాటు సాగునీటి కాలువ నిర్వహణపై ప్రత్యేకంగా కృషి చేస్తామని డీసీ చైర్మన్లు తెలిపారు. టీడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో డీసీ చైర్మన్‌లుగా ఎన్నికైన కొమ్మారెడ్డి రాజేష్, ఆళ్ల గోపాలకృష్ణ, దేవినేని సత్యనారాయణలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పుట్టా సురేష్, వేములపల్లి శ్రీనివాసరావు, గుండపనేని ఉమావరప్రసాద్, మోటూరి శ్రీనివాస్, వేగిరెడ్డి పాపారావు, మండాది రవీంద్ర, కసుకుర్తి రంగామణి, గోపి, పాల్గొన్నారు.



బోడె ప్రసాద్‌ను కలిసినయార్లగడ్డ రాజారావు

మర్యాదపూర్వక కలయిక

కంకిపాడు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): తెన్నేరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికైన యార్లగడ్డ రాజారావు మంగళవారం పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో యార్లగడ్డ రాజారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ చొరవతో తెన్నేరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ పరిధిలో ఉన్న సుమారు 10 వేల ఎకరాలకు సాగు నీటిని సకాలంలో అందించేందుకు కృషి చేస్తానన్నారు. రైతులకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, సాగు నీటి సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లతో రాజా

పెనమలూరు, డిసెంబరు17(ఆంధ్రజ్యోతి): నీటి సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ(డీసీ)లకు ఏకగ్రీవంగా ఎన్నికయిన ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లకు స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. తెన్నేరు ప్రెసిడెంటు, వైస్‌ప్రెసిడెంట్లుగా యార్లగడ్డ రాజాబాబు, తోటసాంబశివరావు, వెంట్రప్రగడకు తుమ్మల జగదీష్, కలపాల ఫణిప్రకాష్, కంకిపాడుకు ప్రెసిడెంటుగా దేవినేని రత్నభూషణ్, వైస్ ప్రెసిడెంటుగా రామినేని వెంకటరామారావులు ఎంపికయ్యారు. ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన ...

కంకిపాడు, వెంట్రప్రగడ నీటి సంఘాల డీసీల ప్రెసిడెంట్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయిన దేవినేని రత్నభూషణ్, తుమ్మల జగదీష్‌లు ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ముమ్మరంగా టీడీపీ సభ్యత్వ నమోదు

పెనమలూరు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం కానూరు సనత్‌నగర్‌లో టీడీపీ కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు వెలగపూడి శంకరబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. నూతన సభ్యత్వాల నమోదుతో పాటు పాత సభ్యత్వాలను కూడా రెన్యూవల్ చేసినట్లు శంకరబాబు తెలిపారు. కార్యక్రమంలో షేక్ సమీర్, జానీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

కంకిపాడు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : బైక్ అదుపు తప్పి పంట కాలువలో పడటంతో యువకుడు మృతి చెందిన ఘటన ఈడుపుగల్లులో మంగళవారం తెల్లవారు జామున జరిగింది. సేకరించిన సమాచారం మేరకు ఉప్పలూరు గ్రామానికి చెందిన కొట్ట గోపి సాయి (30) గత కొంత కాలంగా పోరంకిలో నివాసముంటున్నాడు. ఓ ప్రైవేటు ట్రావెల్స్‌లో బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. మంగళవారం తెల్లవారు జామున పోరంకి నుంచి ఈడుపుగల్లు మీదుగా ఉప్పలూరు వెళ్తుండగా మోటార్ బైక్ అదుపు తప్పి పంట కాలువలో పడిపోయాడు. దీంతో తలకు తీవ్రమైన గాయం కావడంతో సాయి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న కంకిపాడు ఎస్సై సందీప్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై డి. సందీప్ తెలిపారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

● ఎమ్మెల్సీ కె.లక్ష్మణరావు

ఉయ్యూరు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : పెన్షనర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తున్నట్టు ఎమ్మెల్సీ కె.లక్ష్మణరావు అన్నారు. జాతీయ పెన్షనర్స్ దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ఉయ్యూరు యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం నాగళ్ళ రాజేశ్వరమ్మ- జానకీరామయ్య విజ్ఞాన కేంద్రం ఆవరణలో రాష్ట్రప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ఉయ్యూరు యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరాలు, మోసపోతున్న పరిస్థితులు, జాగ్రత్తలను విజిలెన్స్ అండ్ సెక్యూటీ ఏపి ట్రాన్స్‌కో డీఎస్పీ కె.ధర్మేంద్ర తెలియచేశారు. కోర్టుల్లో ఉన్న కేసులకు సంబంధించి హైకోర్టు న్యాయవాది టీవీబీ రాజేశ్వరరావు మాట్లాడారు. రిటైర్డ్ ఎంఈవో కేఏ విశ్వమోహన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఫైనాన్షియల్ అడ్వయిజర్, లయన్స్‌క్లబ్ జోన్ చైర్‌పర్సన్ ఎండీఇస్మాయిల్, దినవహిప్రసాద్, టాక్స్ కన్సల్టెంట్ సీహెచ్ మురళి, ఎస్టీవో ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కె.లక్ష్మణరావు

పొలం పిలుస్తోంది కార్యక్రమం

పెనమలూరు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో గంగూరు, యనమలకుదురు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏవో శైలజ రైతులతో మాట్లాడుతూ మినుము పంటలో ప్రస్తుతం వాడవలసిన ఎరువులను వివరించారు. కోతకోసి పనలుగా ఉన్న ధాన్యాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామ సిబ్బంది అహల్య, జమీల అంజు పాల్గొన్నారు.

సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ

హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి) : బాపులపాడు వెలుగు కార్యాలయంలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యం (ఎస్‌డీజీ)కార్యక్రమం కింద మండలంలోని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మొదటి రోజు మంగళవారం మండల పరిషత్ ఏవో త్రినాథరావు అధ్యక్షతన జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపివో అశోక్‌కుమార్, పంచాయతీరాజ్ ఏఈ జయరాజ్, ఈవోపీఆర్డీ లక్ష్మణరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ షకీల్ అహ్మద్ వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

14 మంది అరెస్ట్

ఉయ్యూరు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : చినఓగిరాల శివారు పొలాల్లో చిత్తులాట ఆడుతున్న వారిపై మంగళవారం తన సిబ్బందితో దాడిచేసి 14 మందిని అరెస్ట్‌చేసి వారివద్ద నుంచి రూ. 1,46,000, 8 మోటార్ సైకిళ్లు స్వాధీనపరుచుకున్నట్టు ఉయ్యూరు రూరల్ ఎస్సై కె.సురేశ్‌బాబు తెలిపారు. పొలాల్లో చిత్తులాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు రైతులు, కూలీల వేషధారణలో వెళ్లి చిత్తులాడుతున్న వారిని పట్టుకున్నట్టు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రసాదంపాడు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): రామవరప్పాడు బల్లెంవారి వీధిలోని లక్కీ బార్ ఎదురుగా గుర్తు తెలియని మృతదేహం మంగళవారం లభ్యమైనట్లు పటమట పోలీసులు తెలిపారు. కొంత కాలంగా రామవరప్పాడు పరిసర ప్రాంతాల్లో యాచిస్తుండేవాడన్నారు. మృతుడికి సూమారు 40 సంవత్సరాలు ఉంటాయని వెల్లడించారు. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించినట్లు తెలిపారు. మృతుని వివరాలు తెలిసిన వారు 94406 27036ను సంప్రదించాలని కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : విద్యాభివృద్ధికి, మౌలికసదుపాయాల కల్పనకు దాతలు సహకరించడం అభినందనీయమని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని హెచ్‌ఎం కొమ్మా విజయ్ అన్నారు. వేలేరు హైస్కూల్‌కు వితరణ చేసిన అంప్లిఫైయర్, 2మైక్ సెట్‌లను మంగళవారం దాత డాక్టర్ అశోక్‌చౌదరి హెచ్‌ఎంకు అందజేశారు. విద్యాభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తన వంతు సహకారంగా రూ. 18వేల విలువైన మైక్ సెట్‌లను అందజేయడం జరిగిందని డాక్టర్ అశోక్‌చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ టాన్యాగిరి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అంప్లిఫైయర్‌ను అందజేస్తున్న డాక్టర్ అశోక్‌చౌదరి

జాతీయ స్థాయి కరాటేలో జంక్షన్ విద్యార్థులకు పతకాలు

హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఇటీవల వైజాగ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో జంక్షన్ టైగర్ పవర్ క్లబ్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించినట్లు క్లబ్ కోచ్ కట్టా సుధాకర్ తెలిపారు. ఈ నెల 15న వైజాగ్ పోర్ట్ ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో బాలుర విభాగంలో ఎనికేపల్లి ప్రేమ్‌సాగర్ రజతం, కట్టా మనోజ్ బంగారు పతకం, బాలికల విభాగంలో ఎనికేపల్లి సుసన్న, కారుమంచి శ్రీవర్షిత, కారుమంచి మేఘన రజత పతకాలు సాధించినట్లు సుధాకర్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను కోచ్ సుధాకర్, స్థానిక శ్రవంతి చారిటబుల్ ట్రస్ట్‌చైర్మన్ వీరమాచనేని సత్యప్రసాద్, తదితరులు అభినందించారు.

136 మందికి ఉచిత వైద్యసేవలు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి) : బండారుగూడెం మాజీ సర్పంచ్ కోటే ఏసుపాదం జ్ఞాపకార్థం కుటుంబసభ్యులు మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరంలో 136 మందికి దంత వైద్యపరీక్షలు నిర్వహించారు. ఏసుపాదం వర్ధంతి సందర్భంగా నవీన్ డెంటల్ కేర్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరంలో డాక్టర్ రామచంద్ర ఆధ్వర్యంలోని వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ కోటే అశోక్‌కుమార్ అవసరమైన వారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. సీపీఎం నాయకుడు బర్రె లెనిన్, మేరుగు దేవయ్య, పరిమి బాలయ్య తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రామచంద్ర



ట్రాఫిక్‌ను మళ్లిస్తున్న పోలీస్ సిబ్బంది

ట్రాఫిక్ మళ్లింపు

హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతి ద్రౌపదిముర్ము విజయవాడ పర్యటన కారణంగా మంగళవారం హనుమాన్‌జంక్షన్‌లో వాహనాలను దారి మళ్లించారు. ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో బొమ్ములూరు చెక్ పోస్టు, హనుమాన్ జంక్షన్ సెంటర్‌లో వాహనాలను మళ్లించారు. హైదరాబాద్ వెళ్లే భారీ వాహనాలను నూజివీడు, ఇబ్రహీంపట్నం మీదుగా చెన్నై వెళ్లే వాహనాలను గుడివాడ మీదుగా మళ్లించారు.



షర్మిల జన్మదిన వేడుకలలో కాంగ్రెసు నాయకులు

వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలు

పెనమలూరు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక కానూరు విజయలక్ష్మి బాంక్వెట్ హాలులో నియోజకవర్గ సమన్వయకర్త ధనేకుల మురళీమోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ వేడుకల్లో మొదట షర్మిల జన్మదిన కేక్ కట్ చేసి అన్నసంతర్పణ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణా జిల్లా కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మార్నీడి బాబ్జీ మాట్లాడుతూ షర్మిల ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందన్నారు. కృష్ణా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గొల్లు కృష్ణ . ధనేకుల మురళీమోహన్ పీసీసీ ప్రధాన కార్యదర్శి మొవ్వ మోహన్‌రావు, సుబ్రహ్మణ్యం, ఝాన్సీరాణి, రాధామాధవి, పాల్గొన్నారు.





జనరల్ యానిమల్ హౌస్‌ను కమ్మేసిన చెట్లు

వైద్య కళాశాలలో పిచ్చిమొక్కల సాగు!

● సిద్ధార్థ మెడికల్ కళాశాల ప్రాంగణంలో ఎటుచూసినా అవే
● విషసర్పాలకు ఆవాసమైన వైనం ● ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

ప్రభుత్వాసుపత్రి, ఆంధ్రజ్యోతి: సిద్ధార్థ మెడికల్ కళాశాల ప్రాంగణం పిచ్చిమొక్కలకు నిలయంగా మారిపోయింది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంతో అవి దట్టంగా పెరిగి వ్యాప్తి చెందుతున్నాయి. విష సర్పాలు సంచరిస్తున్నాయని వసతి గృహం నుంచి క్లాసులకు వెళ్లే విద్యార్థులు వాపోతున్నారు. మరోవైపు పారిశుధ్య లోపంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. పారిశుధ్య నిర్వహణకు ప్రభుత్వం నుంచి నిధులు విడుదలవుతున్నా వాటిని ఖర్చుచేసి పారిశుధ్యాన్ని మెరుగుపర్చాల్సిన కళాశాల యాజమాన్యం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తోంది. బాలుర వసతి గృహం పక్కనే చెత్తాచెదారం గుట్టలు గుట్టలుగా పోసి ఉంచారు. మరోపక్క నర్సింగ్ స్కూల్ సమీపంలో ఎప్పుడో నరికిన ఎండిన చెట్లను తొలగించలేదు. దీంతో ఆ ప్రాంతంలోనూ పాములు సంచరిస్తున్నట్టు విద్యార్థులు వాపోతున్నారు. అధ్వాన పారిశుధ్యంతో ఎప్పుడు ఏ వ్యాధులు సోకుతాయోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థులకు కలుగుతున్న ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.

తెరపైకి బందరు బంధాలు..!

పేర్ని నానికి కూటమి నేతల అండ! రగులుతున్న కార్యకర్తలు

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం: రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరనే నానుడి. ప్రస్తుతం బందరు రాజకీయాలకు దాన్ని అన్వయించే పరిస్థితి ఏర్పడింది. అధికారం ఉన్నా, లేకున్నా, రాజకీయ నేతలు కుంభకోణాలు, వివిధ అవినీతి ఆరోపణల్లో చిక్కుకుంటే ఒకరినొకరు కాపాడుకునే ప్రయత్నం తెరవెనుక జరుగుతున్నాయా? విభిన్నమైన రాజకీయ పరిస్థితులు బందరులో వేళ్లానుకున్నాయా? అనే ప్రశ్నలు వారం రోజులుగా ఉదయిస్తున్నాయి. తాజాగా నూజివీడులో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణలో టీడీపీ ఎమ్మెల్యేలు, మంత్రి కొలుసు పార్థసారథి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుతోపాటు గతంలో చంద్రబాబు నివాసంపైకి వెళ్లిన జోగి రమేశ్ ర్యాలీ, సభావేదికపై పాలు పంచుకోవడం టీడీపీ శ్రేణుల్లో తీవ్ర చర్చకు దారితీసింది. వారంరోజులుగా బందరుకు చెందిన మాజీ మంత్రి పేర్ని నానికి చెందిన గోడౌన్ల నుంచి 3,708 బస్తాల బియ్యం మాయమైన ఘటన వెలుగులోకి వచ్చినా అధికార పార్టీ నేతలు పెదవి విప్పకపోవడంపై టీడీపీ కార్యకర్తల మధ్య చర్చ జరుగుతోంది. సోమవారం మంత్రి కొల్లు రవీంద్ర మీడియా సమావేశం మినహా, మరే నేత కనీసం మాట్లాడకపోవడంతో కార్యకర్తలు రగిలిపోతున్నారు.



● 3,708 బస్తాల బియ్యానికి లెక్కలు లేవని అంగీకరించినా నోరు మెదపని కూటమి నేతలు
● తెరవెనుక చక్రం తిప్పుతోంది ఎవరు?
● నూజివీడు లచ్చన్న విగ్రహావిష్కరణ వ్యవహారం ఇక్కడా కొనసాగుతోందా?

నాటి బంధం బందీ చేస్తోందా..?

బందరు నియోజకవర్గంలో రాజకీయ నేతలెవరైనా, ఏ పార్టీలో ఉన్నా వారి మధ్య అలవిమాలిన స్నేహంతోపాటు, తెరవెనుక వ్యాపార సంబంధాలుంటాయి. పార్టీల పరంగా పగలు విమర్శించుకున్నా రాత్రికి అందరూ ఒకరి భుజంపై ఒకరు చేతులు వేసుకుని సరదాగా మాట్లాడుకునే సంస్కృతి నేటికీ గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతూనే ఉంది. అందుకే ఎవరు అవినీతి ఆరోపణల్లో చిక్కుకున్నా స్పందించరు. తాజాగా పేర్ని నాని తన గోడౌన్‌లో 3,708 బస్తాల బియ్యం తరుగు ఉందని, ఎంత నగదు చెల్లించాలో చెబితే ప్రభుత్వానికి చెల్లిస్తానని స్వయంగా జేసీకి లేఖ రాశారు. దీంతో బియ్యం మాయమైన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వారం రోజులుగా మీడియాలో కథనాలు వెలువడుతూనే ఉన్నాయి. అయినా అధికారపక్ష కీలక నేతలెవరూ సరిగా స్పందించలేదు. దీనివెనుక కూటమి నేతలకు, మాజీ మంత్రి పేర్ని నానికి మధ్య బలమైన సత్సంబంధాలే కారణమనే అంశంపై టీడీపీ, జనసేన కార్యకర్తల మధ్య చర్చ జరుగుతోంది.

అధికారులపై ఒత్తిడి తెచ్చేదెవరు?

కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న పేర్ని నాని తరచూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలు, ఇతరత్రా అంశాలపై తనదైన శైలిలో మీడియా ముఖంగా విరుచుకుపడుతూ ఉంటారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై విమర్శలు చేసేందుకు వైసీపీ తరఫున పేర్ని నానినే మాజీ సీఎం సాధనంలా వాడుకుంటారు. కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు పీడీఎస్ బియ్యం ఎగుమతుల వ్యవహారంపై ఉపముఖ్యమంత్రి పరిశీలించి వచ్చిన తరువాత పేర్ని నాని ఈ అంశంపై విలేకరుల సమావేశంలో సెటైర్లు వేశారు. ఆ కొద్దిరోజులకే ఆయన పీడీఎస్ బియ్యం మాయం కేసులో చిక్కుకున్నారు. ఇంతా జరిగినా జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, టీడీపీ సీనియర్ నేతలు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ కూటమి నేతలెవ్వరూ పేర్ని నాని అక్రమాలపై విచారణ చేయాలని డిమాండ్ చేయకపోవడం విశేషం. అంతేకాక పీడీఎస్ బియ్యం మాయం కేసులో అధికారులు త్వరగా పేర్నినానిపై చర్యలు తీసుకోకుండా తెరవెనుక అధికారపక్ష నేతలే ఒత్తిడి తెస్తున్నారని కూటమి కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు.



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్ సుందర్‌కు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న ఈవో రామారావు, అర్చకులు, తదితరులు

దుర్గమ్మ సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

వన్‌టౌన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్‌సుందర్ మంగళవారం దర్శించుకున్నారు. ఈవో రామారావు, అధికారులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. ఆలయ మర్యాదల అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకున్నారు. తరువాత ఈవో రామారావు, అర్చకులు వారికి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందజేయగా వేద పండితులు వేద ఆశీస్సులు అందజేశారు.



వెంకటాద్రి రైస్ మిల్లులో పరిశీలిస్తున్న కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

20న గంగూరులో సీఎం పర్యటన

గంగూరు (కంకిపాడు), డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 20న గంగూరులో నిర్వహించే పలు కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హెల షారూన్, పెనమలూరు, కంకిపాడు తహసీల్దార్ గోపాల కృష్ణ, భవన్నారాయణతో కలిసి పెనమలూరు కంకిపాడు మండలాల్లో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. పెనమలూరు తహసీల్దార్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 20న గంగూరులో నిర్వహించే రెవెన్యూ సదస్సుతో పాటు రైతు సేవా కేంద్రాల్లో పరిశీలించి ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకునే అవకాశం ఉందన్నారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఇంకా పూర్తిస్థాయిలో ఖరారు కాలేదన్నారు.

కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి

● తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గద్దె

వన్‌టౌన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అని తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గద్దె వెంకటేశ్వర ప్రసాద్ (గద్దె ప్రసాద్) అన్నారు. మంగళవరం ఆటోనగర్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి రైతు పండించిన పంటను జిల్లాలో ఎక్కడైనా అమ్ముకునే వెసులుబాటు కూటమి ప్రభుత్వం కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. గత జగన్ రెడ్డి ప్రభుత్వంలో రైతుల పంటకు గిట్టుబాటు ధర లేకుండా పోయిందని, డబ్బులు కూడా సమయానికి వచ్చేవి కాదని, దీంతో రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకునేవారన్నారు. రైతుకు అండగా ఉంటున్న సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి అచ్చెంనాయుడు, మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

టిప్పర్ ఢీకొని వ్యవసాయ కూలీ మృతి

విద్యాధరపురం, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): అతి వేగంగా, అజాగ్రత్తగా ప్రయాణించిన టిప్పర్ ట్రాక్టర్‌ను ఢీకొనటంతో ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న బాపట్ల జిల్లాకు చెందిన వ్యవసాయ కార్మికుడు అక్కడికక్కడే మృతిచెందినట్టు మంగళవారం భవానీపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బాపట్ల జిల్లా, నగరం మండలం, కూపనపూడి గ్రామానికి చెందిన కాగితాల దుర్గారావు (64), అతడి భార్య విక్టోరియా 8 ఏళ్లుగా గొల్లపూడిలో నివాసం ఉంటూ వ్యవసాయ రైతు వెలగపూడి రామకోటేశ్వరరావు పొలంలో పనిచేస్తున్నారు. మంగళవారం ఉదయం దుర్గారావు, మరికొందరు కూలీలు నారు కోసం ట్రాక్టర్‌లో రాయనపాడు వైపునకు బయలుదేరారు. పైపుల కంపెనీ వద్దకు వెళ్లేసరికి వెనుక నుంచి వచ్చిన టిప్పర్ దుర్గారావు ప్రయాణిస్తున్న ట్రాక్టర్‌ను ఢీకొని దుర్గారావు పై నుంచి వెళ్లింది. దీంతో అతడు అక్కడికక్కడే చనిపోయాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడికి ఇద్దరు సంతానం ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

పెన్షనర్లు, ఉద్యోగులకు గత ప్రభుత్వంలో తీరని నష్టం

గన్నవరం, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగుల ప్రయోజనాలను కాలరాసిందని, 2018 టీడీపీ ప్రభుత్వ హయాంలో అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ తీసుకువస్తే దాన్ని వైసీపీ విస్మరించిందని ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పెన్షనర్స్ దినోత్సవ వార్షిక సభ అధ్యక్షుడు ఆవుటపల్లి మోహనరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బొబ్బరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వంపై అడిషనల్ క్వాటమ్ పెన్షన్‌ను ఇచ్చి తీరాల్సిందేనని పోరాడామన్నారు. భార్య భర్తలిద్దరూ ఉద్యోగులైతే హెచ్‌ఆర్ఏ ఒక్కరికే ఇస్తామని వైసీపీ ప్రభుత్వం చెప్పిందన్నారు. చర్చల్లో కూర్చుని ఒప్పందం చేసుకున్నవి కూడా అమలు చేయకపోవటంతో చలో విజయవాడకు పిలుపునిచ్చామన్నారు. దేశవ్యాప్తంగా స్పందన వచ్చిందన్నారు. ఏపీజేఏసీ అమరావతి 93 రోజుల పాటు ఉద్యమాలు చేసిందన్నారు. ముందు వరుసలో రిటైర్డ్ ఉద్యోగులున్నారన్నారు. రూ.6వేల కోట్ల జీపీఎఫ్‌ను దారి మళ్లించటంతో రిటైర్డ్ అయిన ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో 17న జీతాలు, పెన్షన్‌లు పడేవన్నారు. పోరాటాల విచ్ఛిన్నానికి కుట్రపన్నిందన్నారు.అనంతరం సీనియర్ సిటీజన్స్‌ను సత్కరించారు. ఏపీ ఎస్‌జీఆర్ఈ అసోసియేనన్ కార్యదర్శులు లోవకుమార్, ఎన్.నారాయణ, ఎస్టీవో టి.నాగరాజు, గన్నే వెంకట్రావు, పి.లక్ష్మీ, మద్దుకూరి విజయకుమార్, పెద్దు వెంకటరత్నం, కనపర్తి సంగీతరావు ఎస్ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.



సీనియర్ సిటీజన్స్‌ను సత్కారిస్తున్న ఏపీజేఏసీ అమరావతి చైర్మన్ వెంకటేశ్వర్లు

ప్రభుత్వాలు రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనాలు కాపాడాలి

గవర్నర్‌పేట: ఉద్యోగ విరమణ చేసిన అందరి ప్రయోజనాలు కాపాడేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని, రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అన్ని వేళలా తమ సంఘం అందుబాటులో ఉంటుందని ఏపీజేఏసీ అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. పెన్షనర్స్ డే సందర్భంగా మంగళవారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలోని వాకర్స్ అసోసియేషన్ హాలులో సీనియర్ రిటైర్డ్ ఉద్యోగులకు సత్కారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన బొప్పరాజు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించి లక్షలాది మంది పెన్షనర్లను ఆదుకోవాలని కోరారు.ఏపీ జేఏసీ అమరావతి ప్రధాన కార్యదర్శి పెనుమాక రాజు, ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అధ్యక్షుడు శాస్త్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ. లక్ష్మీనారాయణ, రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.సూర్యారావు, నేతలు పాండురంగారావు, నాగేశ్వరరావు, హనుమంతరావు, వీపీ శర్మ పాల్గొన్నారు. 75ఏళ్లు పైబడిన రిటైర్డ్ ఉద్యోగులను సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.



మహిళా పశుపోషకులకు ఖనిజ లవణ మిశ్రమ ప్యాకెట్లను అందజేస్తున్న డాక్టర్ కె.శ్రీనివాసులు, టీడీపీ నేతలు

పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

● డాక్టర్ శ్రీనివాసులు

ఉంగుటూరు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయానికి అనుబంధంగా పశుపోషణ చేపట్టే రైతులకు అదనపు ఆదాయం కల్పించేలా తగిన చేయూతనందించి, పాడిపరిశ్రమను మరింత అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు ప్రత్యేక పథకాలు అమలుచేస్తోందని, పశుపోషకులు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుగణాభివృద్ధిశాఖ కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ కె.శ్రీనివాసులు అన్నారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధకశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని పెద అవుటపల్లిలో మంగళవారం ఉచిత పశుగర్భకోశ వ్యాధుల చికిత్సా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పశుపోషణ లాభసాటిగా ఉండాలంటే పశువులకు పచ్చిమేత, దాణా సమృద్ధిగా అందించడంతోపాటు ఆరోగ్యపరిరక్షణలో మేలైన సమగ్ర యాజమాన్య పద్ధతులు రైతులు పాటించాలన్నారు. పశుసంవర్ధకశాఖ అల్లాపురం ప్రాంతీయ పశువైద్యశాల ఏడీ డాక్టర్ ఎం.వి.బాలకృష్ణారావు మాట్లాడుతూ పశువుల్లో గర్భకోశ సమస్యలను అశ్రద్ధచేయకుండా సరైన వైద్యచికిత్సలు అందించాలన్నారు. ఈ పశువైద్యశిబిరంలో 82 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, ఖనిజలవణ మిశ్రమం (మినరల్ మిక్చర్)ప్యాకెట్లను అందజేశారు. వెటర్నరీ డాక్టర్లు నాగార్జున, మల్లిబాబు, రెడ్డెమ్మ, స్థానిక టీడీపీ నేతలు ఆళ్ల హనోక్, మున్నా రామకృష్ణ, కొండేటి వెంకటేశ్వరరావు, కొండేటి ఏడుకొండలరావు, సూర్యనారాయణ, యార్లగడ్డ విజయ్‌బాబు, వెటర్నరీ సిబ్బంది వెంకట్రామయ్య, రఘు, శివ, ఆషా, గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు.

పెన్షన్ సంస్కరణలను వ్యతిరేకిస్తాం

● ఎల్ఐసీ పెన్షనర్స్

గవర్నర్‌పేట, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): దేశంలోని పెన్షనర్ల ప్రయోజనాలు దెబ్బతీసే సంస్కరణలను వ్యతిరేకిస్తామని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.ఎస్. పాత్రుడు అన్నారు. పెన్షనర్స్ డే సందర్భంగా ఆలిండియా ఇన్సూరెన్స్ పెన్షనర్స్ అసోసియేషన్ మచిలీపట్నం డివిజన్ ఆధ్వర్యంలో మంగళవారం బీసెంట్ రోడ్డులోని ఎల్ఐసీ కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో సభ జరిగింది. ఈ సందర్భంగా పాత్రుడు మాట్లాడుతూ పెన్షనర్లకు వేతన సవరణ జరిగిన జరిగినప్పుడు ఎల్ఐసీ పెన్షనర్లకు కూడా సవరణలు జరగాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరించాలని కోరారు. కనీస పెన్షన్ కోసం దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. పెన్షనర్స్ డే స్ఫూర్తితో దేశవ్యాప్తంగా పెన్షనర్లు ఐక్యంగా తమ ప్రయోజనాల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పి.కృష్ణ మాట్లాడుతూ ఎల్ఐసీలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని పెంచడాన్ని వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. కోట్లాది మంది బీమా వినియోగదారుల ప్రయోజనాలు పరిగణలోకి తీసుకుని ఎల్ఐసీలో ప్రభుత్వ వాటాల ఉపసంహరణ చేయవద్దని కోరారు. బీమా ప్రీమియంపై జీఎస్టీ రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. జీబీసీలో ఉద్యోగులకు వేతన సవరణ చేయాలన్నారు. అసోసియేషన్ నేతలు ఎన్ గోపాలకృష్ణ, పి. ధృవనారాయణ, కె. దుర్గాప్రసాద్, ఎంఎస్ఆర్ మూర్తి, ఉద్యోగ సంఘ నేతలు సీహెచ్ కళాధర్, ఎంవీ సుధాకర్, ఎన్ శ్రీనివాస్, టి. అశోక్‌కుమార్ పాల్గొన్నారు.



బీసెంట్ రోడ్డు ఎల్ఐసీ కార్యాలయం వద్ద సభ నిర్వహిస్తున్న ఎల్ఐసీ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులు

విద్యుత్ బస్సులను ఆర్టీసీకే ఇవ్వాలి

వన్‌టౌన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ బస్సులను ఆర్టీసీకే ఇవ్వాలని ప్రజా రవాణ సంస్థ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ గౌరవాధ్యక్షుడు షేక్ జిలానీ, అధ్యక్షుడు సి.హెచ్. సుందరయ్య, ప్రధాన కార్యదర్శి ఎం.అయ్యప్ప రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు విద్యుత్ వాహనాలను ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. 2029 నాటికి ఆర్టీసీలో పూర్తిగా ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. ఈ బస్సులను ఆర్టీసీ తన ఉద్యోగులతోనే నడిపించాలని, ప్రయాణికులకు కూడా సంతోషాన్నిచ్చిందన్నారు. ఆర్టీసీ రూట్లలో నడిచే విద్యుత్ బస్సులన్నీ సంస్థ బస్సులే ఉండాలన్నారు. దశల వారీగా ఆర్టీసీలో విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టేందుకు చక్కని ప్రణాళికను రూపొందించాలన్నారు. కాలంచెల్లిన బస్సుల స్థానే కొత్త ప్రభుత్వం విద్యుత్ బస్సులను కొనుగోలు చేయాలన్నారు. విద్యుత్ బస్సులు తయారీదారులకు కేంద్రం ఇస్తున్న సబ్సిడీ ఆర్టీసీకే ఇవ్వాలన్నారు. ఇప్పుడున్న అద్దె బస్సులను దశలవారీగా తగ్గించి విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టాలన్నారు. దీనిపై ఆర్టీసీలోని అన్ని కార్మిక సంఘాలతో రవాణ శాఖ మంత్రి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఆర్టీసీ డ్రైవర్లకు విద్యుత్ బస్సుల నిర్వహణపై శిక్షణ ఇవ్వటం లేదన్నారు. విద్యుత్ బస్సుల ముసుగులో ఆర్టీసీని ప్రైవేట్‌కు కట్టబెట్టే చర్యలు ప్రభుత్వం తీసుకుంటే పోరాటాలకు సిద్ధంగా ఉన్నామన్నారు.

రైతుబజార్ల ఈవోల బదిలీ

విజయవాడ, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ జిల్లాలో రైతుబజార్ల ఎస్టేట్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లను బదిలీ చేస్తూ రైతుబజార్ల సీఈవో మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో మొత్తం 11మంది ఈవోలు, సూపర్‌వైజర్లకు స్థానచలనం కలిగింది. రైతుబజార్ సీఈవో కార్యాలయంలోని ఎస్టేట్ ఆఫీసర్ ఎస్.కరుణాకర్‌ను కేదారేశ్వరపేటకు బదిలీ చేశారు. కేదారేశ్వరపేటలోని ఎం.రమేష్‌బాబును పటమటకు బదిలీ చేశారు. ఏపీఐఐసీ కాలనీలోని రైతుబజార్‌కు ఇన్‌చార్జిని అప్పగించారు. జీఎస్ రాజు రోడ్డు రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్‌గా ఉన్న పి.ఉదయ్‌కిరణ్ మూర్తిని పాయకాపురం బదిలీ చేశారు. జీఎస్ రాజు రోడ్డు రైతుబజార్‌కు ఇన్‌చార్జికి బాధ్యతలు అప్పగించారు. కంచికచర్లలోని ఆర్.అజయ్‌కుమార్‌ను ఇబ్రహీంపట్నం ఇన్‌చార్జిగా బదిలీ చేశారు. పాయకాపురంలోని సూపర్‌వైజర్ ఆర్.అన్నామణి, కేదారేశ్వరపేటలోని కె.కృష్ణమోహన్‌ను పటమటకు మార్పు చేశారు. అజిత్‌సింగ్‌నగర్‌లోని బి.వెంకటేశ్వరరావును పాయకాపురానికి, పటమటలోని జి.వెంకటేశ్వరరావును అజిత్‌సింగ్‌నగర్‌కు, భవానీపురంలోని డీవీఎస్ భద్రరావును కేదారేశ్వరిపేటకు, పటమటలోని కె.సుధీర్‌కుమార్‌ను భవానీపురానికి, చల్లపల్లిలోని వి.లక్ష్మణ్‌గౌడ్‌ను కేదారేశ్వరిపేట రైతుబజార్‌కు బదిలీ చేశారు.

వైజాగ్‌లో వాతావరణం అనుకూలించక వెనక్కి వచ్చిన ఎయిర్ ఇండియా

గన్నవరం, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రతిరోజు రాత్రి వైజాగ్ వెళ్లే ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం అక్కడ వాతావరణం అనుకూలించక తిరిగి వెనక్కి వచ్చింది. మంగళవారం బెంగళూరు నుంచి 7.35 గంటలకు వచ్చిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ 42 మంది ప్రయాణికులతో 8 గంటలకు వైజాగ్ బయలుదేరి వెళ్లింది. వైజాగ్ విమానాశ్రయంలో విమానం ల్యాండింగ్ అయ్యేందుకు వాతావరణం అనుకూలించకపోవడంతో కొద్దిసేపు చక్కర్లు కొట్టి మళ్లీ గన్నవరం విమానాశ్రయానికి 9.50 గంటలకు చేరుకుంది. ఆ విమానంలో మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ఉన్నారు.

ట్రేడ్ లైసెన్స్‌తో వ్యాపారుల ఇబ్బందులు

ధర్నాచౌక్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షుడు వక్కలగడ్డ భాస్కరరావు రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ఎం.హరినారాయణన్‌ను ఆయన కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో వ్యాపారులు ట్రేడ్ లైసెన్స్ వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. లైసెన్స్ ఫీజు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని, ట్రేడ్ లైసెన్స్ చెల్లించని వారికి పెనాల్టీలు అధిక మొత్తంలో విధిస్తున్నారన్నారు. మున్సిపల్ పరిధిలో కమర్షియల్ కాంప్లెక్స్ లీజ్ పూర్తవగానే లీజ్‌ను పొడిగించాలన్నారు. కాంప్లెక్స్‌లో అద్దెలు ఎక్కువగా ఉంటున్నాయని వాటిని తగ్గించి చిన్ని వ్యాపారులకు తోడ్పాటు అందించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ తగిన చర్యలు తీసుకుంటానని చెప్పారన్నారు.

ధర్నాకు అనుమతి నిరాకరణ తగదు

ధర్నాచౌక్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్‌కు వ్యతిరేకంగా ఈ నెల 19న స్థానిక ధర్నాచౌక్‌లో నిరసన తెలిపేందుకు అనుమతివ్వకపోవడం సరైంది కాదని దళిత బహుజన పార్టీ (డీబీపీ) ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జ్ ఎస్.ఆంజనేయ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనిపై హైకోర్టులో పిటిషన్ వేశామని, రాజ్యాంగం కల్పించిన భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను కూటమి ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. ధర్నాల అనుమతులకు కూడా న్యాయస్థానాలను ఆశ్రయించేలా వ్యవహరిస్తున్న ప్రభుత్వ నియంతృత్వ విధానాలకు స్వస్తి పలకాలని హితవు పలికారు.



టెస్ట్ టెస్ట్ పేపర్స్‌ను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్, ఎన్‌జీవో నేతలు

ఎస్ఎస్‌సీ-2025 టెస్ట్ పేపర్స్ ఆవిష్కరణ

గవర్నర్‌పేట, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): సాధారణ విద్యార్థులకు సైతం ఉపయోగపడేలా యూటీఎఫ్ 30ఏళ్లుగా పదో తరగతి టెస్ట్ పేపర్స్‌ను రూపొందిస్తూ విద్యార్థులకు లబ్ధి చేకూర్చడం అభినందనీయమని ఏపీఎస్‌జీవోస్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఏ విద్యాసాగర్ అన్నారు. యూటీఎఫ్ రూపొందించిన ఎస్ఎస్‌సీ-2025 టెస్ట్ పేపర్స్ ఆవిష్కరణ మంగళవారం ఎంజీ రోడ్డులోని యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ నిష్ణాతులైన ఉపాధ్యాయుల చేత రూపొందించబడిన టెస్ట్ పేపర్స్‌ను సద్వినియోగం చేసుకుని టెన్త్ పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని విద్యార్థులను కోరారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే శ్రీనివాసరావు మాట్లాడుతూ టెస్ట్ పేపర్స్ కావాల్సిన వారు యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సుందరయ్య మాట్లాడుతూ టెస్ట్ పేపర్స్ రూపకల్పనకు యూటీఎఫ్ రాష్ట్ర ప్రచురణ కమిటీ ఎంతో శ్రమకోర్చి పేపర్స్‌ను 4 నెలల ముందే విద్యార్థులకు అందుబాటులోకి తేవడం అభినందనీయమన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పీ మనోహర్‌కుమార్, జిల్లా కార్యదర్శి ఎం. లింగారెడ్డి, నేతలు ఏ గోపాలకృష్ణ, సైదా సాహెబ్, పూర్ణచంద్రరావు, ఎన్‌జీవో నేతలు డి. సత్యనారాయణ, పి. రమేష్, బి. సతీష్‌కుమార్, బి. వెంకటరమణ పాల్గొన్నారు.

సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడిగా రాజయ్య



పెనమలూరు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రతిష్ఠాత్మక సిద్ధార్థ అకాడమీ ఆఫ్ జనరల్, టెక్నికల్ ఎడ్యుకేషన్ అధ్యక్షునిగా మలినేని రాజయ్య ఎంపికయ్యారు. తాజ్ వివంతా చైర్మన్‌తోపాటు 18 సంస్థలను నిర్వహిస్తున్న రాజయ్య అకాడమీ అధ్యక్షునిగా ఎంపికవడం శుభపరిణామమని సిద్ధార్థ మేనేజ్‌మెంట్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. గత అధ్యక్షులు చదలవాడ నాగేశ్వరరావు స్థానంలో రాజయ్య అధ్యక్షులుగా నియమితులయ్యారు. అధ్యక్షుని మార్పుతో సంబంధం లేకుండా కమిటీలోని ఇతర పాలకవర్గ సభ్యులు పాలడుగు లక్ష్మణరావు, సూరెడ్డి వెంకటేశ్వరరావు, నాగభూషణరావు, చనుమోలు కృష్ణారావు, నిమ్మగడ్డ లలిత ప్రసాద్, సూరెడ్డి విష్ణులు అవే పదవుల్లో కొనసాగుతారని అకాడమి ఆ ప్రకటనలో తెలిపింది.

బాలికను వేధించిన ముగ్గురి అరెస్ట్

ఉంగుటూరు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రేమ పేరుతో బాలికను మభ్యపెట్టి ఇంటినుంచి తీసుకెళ్లిన కేసులో యువకుడిని, అతడికి సహకరించిన తల్లిదండ్రులను ఆత్కూరు పోలీసులు అరెస్ట్‌చేశారు. ఎస్సై చావా సురేష్ తెలిపిన వివరాల ప్రకారం గన్నవరం మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన కొలుసు వీరబాబు (32) 14 ఏళ్ల బాలికను కొన్నాళ్ల నుంచి ప్రేమ పేరుతో వెంటపడుతున్నాడు. ఈనెల 14న మాయమాటలు చెప్పి బాలికను తీసుకెళ్లిపోయాడు. తల్లిదండ్రులు సహకరించారు. ఇద్దరినీ పల్నాడు జిల్లా వన్నయ్యపాలెంలోని బంధువుల ఇంటికి పంపి పెళ్లి ప్రయత్నాలు చేశారు. బాలిక తల్లిదండ్రులు ఆత్కూరు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదుచేయగా ఎస్సై కేసు నమోదుచేశారు. దర్యాప్తు చేసి వీరబాబును అతడి తల్లిదండ్రులు సీతామహాలక్ష్మి, శివయ్యను మంగళవారం అరెస్ట్ చేసి విజయవాడ కోర్టులో ఇన్‌చార్జి న్యాయమూర్తి సి.రమణారెడ్డి ఎదుట హాజరుపర్చారు. ఆయన 14 రోజుల రిమాండ్ విధించగా నిందితులను జైలుకు తరలించారు. కాగా వీరబాబు గతంలోనూ ఇద్దరు మహిళలను ప్రేమపేరుతో మోసంచేసి పెళ్లిళ్లు చేసుకుని కొంతకాలం కాపురం చేసి వదిలేసినట్టు తేలిందన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	108, 116, 127
చికెన్ విత్ స్కిన్	202
చికెన్ స్కిన్‌లెస్	212

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.610



ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

గుడివాడ, డిసెంబరు17(ఆంధ్రజ్యోతి): గాస్పెల్ ప్రార్థనా మందిరంలో మంగళవారం సెమీ క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు. బర్నబాస్ సజ్జా క్రిస్మస్ సందేశాన్ని అందజేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్‌టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తిశ్రీనివాసరావు క్రైస్తవ సంఘాల పెద్దలు పాల్గొన్నారు. ఎస్‌పీఎం మినిస్ట్రీస్ చర్చి ప్రాంగణంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రావి తదితరులు


గుడివాడ డీసీ చైర్మన్‌గా నియామకపత్రం తీసుకుంటున్న నూతక్కి కుటుంబరావు


కౌతవరం డీసీ చైర్మన్ మల్లిపెద్ది, వైస్ చైర్మన్ వీరమాచనేనికి అభినందనలు


కోసూరు అధ్యక్ష, ఉపాధ్యక్షులు చలసాని, పరిశెకు అభినందనలు


పమిడిముక్కల చైర్మన్ నాదెళ్ల, వైస్ చైర్మన్ శ్రీనివాసరావుకు...

డీసీ చైర్మన్‌లు ఏకగ్రీవం

గుడివాడ రూరల్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : గుడివాడ డీసీ చైర్మన్‌గా నూతక్కి వెంకట బసవ కుటుంబరావు, వైస్ చైర్మన్‌గా వల్లభనేని వెంకట రత్నం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ధ్రువీకరణ పత్రాన్ని కె.శంకర రావు అందజేశారు. ఇరిగేషన్ ఏఈ వి.వి.రాజ్యలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీనాగ రాజకుమారి పర్యవేక్షించారు. డీసీ చైర్మన్, వైస్ చైర్మన్లను కూటమి నేతలు అభినందించారు.

గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా పాలేటి వెంకట శివనాగ ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్‌గా వీరమాచనేని నాగ జయరామ్ ఎన్నికయ్యారు. కౌతవరం డీసీ చైర్మన్‌గా మల్లిపెద్ది సుబ్రహ్మణ్యేశ్వర చౌదరి, వైస్ చైర్మన్‌గా పరసా పోతురాజు ఏకగ్రీంగా ఎన్నికయ్యారు. మండల టీడీపీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు తోట చిన్నారి, ఎ.రామ్మోహన రావు, పేర్ని జగన్, చిట్టిబొమ్మ నరసింహారావు, బొర్రా నాగేశ్వరరావు, కానూరి సత్తిబాబు, సాయిన శ్రీనివాస్, వీరమాచనేని శివ ప్రసాద్, బొప్పన శివప్రసాద్, గరికపాటి రాంబాబు, యుగంధర్, వడ్లమూడి దేశ పతి, వల్లభనేని రవీంద్ర(పండుబాబు), చాపరాల బాలాజీ, కల్యాణపు నవాబు, బెజవాడ కిషోర్, గాలంకి నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి : మొవ్వ మండలంలోని కోసూరు డీసీ చైర్మన్‌గా భట్లపె నుమర్రు నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షుడు చలసాని శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వాడ్రేపు కామరాజు తెలిపారు. మొవ్వ తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఎన్నికలకు మొవ్వ మండలంలోని నీటి వినియోగదారుల సంఘ అధ్యక్షులు హాజర య్యారు. వైస్ చైర్మన్‌గా పరిశె చలపతిరావు (లంకపల్లి) ఎన్నికయ్యారు. తహసీల్దార్ కె.మస్తాన్, మండల టీడీపీ అధ్యక్షులు లింగమనేని రామలిం గేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. డీసీ చైర్మన్, వైస్ చైర్మన్‌లను రైతులు ఘనంగా సత్కరించారు.

నందివాడ : నందివాడ డీసీ-9 చైర్మన్‌గా బొమ్మనబోయిన ఏసుబాబు, ఉపాధ్యక్షుడుగా నంబూరి రాకేష్, రుద్రపాక డీసీ చైర్మన్‌గా మాజీ సర్పంచ్ పాలడుగు నానారావు, వైస్ చైర్మన్‌గా చదలవాడ శ్రీమన్నారాయణ ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. పాలడుగు ధర్మపాల్, వేములపల్లి వెంకటేశ్వరరావు, కోదండ రామయ్య, ఉప్పల వెంకటేశ్వరరావు, చాట్రగడ్డ రవి, చలసాని కోటే శ్వరరావు, బాబుజీ, పూజారి లక్ష్మి ప్రసాద్, సీతయ్య, వెంకటేశ్వరరావు, నందివాడ మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పమిడిముక్కల : కృష్ణాపురం డీసీ చైర్మన్‌గా నాదెళ్ల సుబ్రమణ్యం, ఉపాధ్యక్షుడిగా తిరుమలశెట్టి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రత్యేక అధికారులు రామ్‌కుమార్, సాయిప్రసాద్ కమిటీ ఎన్నిక నిర్వ హించి ధృవీకరణ పత్రాలు అందజేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు రాజులపాటి శ్రీనివాసరావు, సీనియర్ నాయకుడు జక్కా శ్రీనివాసరావు, గోపాలకృష్ణ, వైస్ ఎంపీపీ లింగమనేని బాబూరావు తదితరులు అధ్యక్ష, ఉపాధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.

పెదపారుపూడి: దోసపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాములపాడు డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. డీసీ పరిధిలోని నీటి సంఘాల అధ్యక్షులు పాల్గొని డీసీ చైర్మ న్‌గా యార్లగడ్డ రవిబాబు, ఉపాధ్యక్షుడిగా ఉజ్జినేని చంద్రశేఖర్‌రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి విక్టర్ బాబు, కో-ఆ ర్డినేటర్ ఇరిగేషన్ ఏఈ రాజగోపాలరావు, తహసీల్దార్ వై.రంగారావు వారికి ధృవీకరణ పత్రాలు అందజేశారు. టీడీపీ నాయకులు సజ్జ శివ కుమార్, ఉజ్జినేని అనిల్, రాధాకృష్ణ, ఉజ్జినేని రాజేష్ సత్కరించారు.

పెదపారుపూడి: వెంట్రప్రగడ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా తుమ్మల జగదీష్, వైస్ చైర్మన్‌గా ఫణి ప్రకాష్‌ని ఎన్నికల్లో వెంట్రప్రగడ డీసీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి విష్ణు, కో-ఆర్డినేట ర్‌గా నాగేశ్వరరావు ధ్రువీకరణపత్రాలు అందజేశారు. పెనమలూరు, గన్నవరం, పామర్రు ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, వర్ల కుమార్ రాజాకు తుమ్మల జగదీష్ కృతజ్ఞతలు తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల, వేదికపై అభివృద్ధి కమిటీ సభ్యులు

ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో ఆసుపత్రి అభివృద్ధి - ఎమ్మెల్యే వెనిగండ్ల

గుడివాడ, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వా మ్యంతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అత్యాధునిక వైద్య సేవలను అందుబా టులోకి తీసుకువస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ ప్రమాణస్వీకారం నిర్వహించారు. చైర్మ న్‌గా వెనిగండ్లతో పాటు కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. కమిటీ సభ్యులను పలువురు ఘనంగా సత్కరించారు. స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, జన సేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఆసుపత్రి సూపరిటెండెంట్ ఇందిరాదేవి, అభివృద్ధి కమిటీ సభ్యులు గుడివాడ జోన్స్ మజ్జి శ్రీనివాస్, చాగంటిపాటి దేవేంద్రుడు, మరీదు కరుణ, కూటమి నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.


సీనియర్ పెన్షనర్‌లను సత్కరిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు శంకరనాథ్ తదితరులు

పెన్షనర్‌ల హక్కుల సాధనకు కృషి

గుడివాడ, డిసెంబరు17(ఆంధ్రజ్యోతి) : పెన్షనర్‌ల హక్కులను సాధించుకోవడంతో నకారా పోషించిన పాత్ర మరువలేనిదని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షడు భవిరి శంకరనాథ్ అన్నారు. ఎన్‌జీవోస్ హోంలో పెన్షనర్‌ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నకారా చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఖజానా అధికారి జ్యోతిశ్వరరావు మాట్లాడుతూ పెన్షనర్‌లు లైఫ్ సర్టిఫికేట్‌లను జనవరి, ఫిబ్రవరి నెలల్లో మాత్రమే అందజేయాలన్నారు. 28మంది సీనియర్ పెన్షనర్లను ఘనంగా సత్కరించారు. ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ బి.ముకుంద్‌రాజ్, విశ్రాంత ప్రిన్సిపాల్ గన్నమనేని వెంకటేశ్వరరావు, ఎం.వి.జి ఆంజనేయులు, పెన్షనర్ పాల్గొన్నారు.

కుట్టుమిషన్ల పంపిణీ

పమిడిముక్కల, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : రోటరీ క్లబ్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ గుంటూరు రామారావు సహకరంతో గోపువానిపాలెం మహిళ లకు ఐదు కుట్టుమిషన్లు మంగళవారం పంపిణీ చేశారు.

రైతు పక్షపతిగా కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే వర్ల

పామర్రు,డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఏకగ్రీవంగా ఎన్నికైన ఆరుగురు డీసీ చైర్మన్లను ఎమ్మె ల్యే కుమార్‌రాజా అభినందించారు. నిడుమోలు డీసీ చైర్మన్ వల్లూరిపల్లి గణేష్, పామర్రు డీసీ చైర్మన్ కొసరాజు వేంకటేశ్వరరావు, కోసూరు డీసీ చైర్మన్ చలసాని శ్రీనివాసరావు, పాముల పాడు డీసీ చైర్మన్ యార్లగడ్డరవి, కృష్ణాపురం డీసీ చైర్మన్ నాదెండ్ల సుబ్రహ్మణ్యం, వెంట్ర ప్రగడ డీసీ చైర్మన్ తుమ్మల జగదీష్‌ను జనసేన నేత తాడిశెట్టి నరేష్‌తో కలిసి సత్కరించారు. మండల టీడీపీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, జక్కా శ్రీనివాస రావు, వేమూరి రజనీకాంత్, రాజులపాటి శ్రీనివాసరావు, కుదరవల్లి శ్రీను కుమార్ తది తరులు పాల్గొన్నారు.

అల్పపీడనంతో రైతుల్లో ఆందోళన

పమిడిముక్కల, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : బంగాళాఖాతంలో అల్ప పీడన ప్రభావంతో రెండు మూడు రోజుల పాటు వర్షసూచన తో వరికోతలు కోసి పనలపై ఉన్న పొలాల్లో రైతులు హడావి డిగా కట్టి కుప్పలు వేస్తున్నారు. కుప్పలు వేసేందుకు రైతులు త్వరపడడంతో కూలి రేట్లు పెంచారనిఆందోళన చెందుతున్నారు.

తోట్లవల్లూరు : అల్పపీడనం ప్రభా వంతో మంగళవారం మబ్బులు కమ్ముకురావ టంతో ధాన్యం రైతుల్లో ఆందోళన నెలకొంది. మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వస్తున్న వార్తలతో అన్నదాతలు కలవరం చెందుతున్నారు. కోసిన ధాన్యాన్ని ఆరబెట్టిన రైతులు పరదాలు కప్పి జాగ్రత్త చేస్తున్నారు.

గుడివాడ రూరల్ : వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు కోసిన వరి పనలను కుప్పలుగా వేసుకోవాలని ఏడీఏ నిమ్మగడ్డ రమాదేవి అన్నారు. మోటూరు, వలివర్తిపాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. బాగా తడిగా ఉన్న వరిపనలపై ఉప్పు ద్రావణం పిచికారి చేసి కుప్పలు వేసుకోవాలన్నారు. వరి పంటను రెండు రోజుల వరకు తొందర పడి కోయవద్దన్నారు. వ్యవసాయ శాఖాధి కారి బోలెంఅనంతలక్ష్మి, వీఏఏలు, మోటూరు, వలివర్తిపాడు రైతులు పాల్గొన్నారు.

మోటూరులో పొలం పిలుస్తోంది

గుడివాడ రూరల్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ప్రజాప్రతినిధులకు ఆధు నిక పరిజ్ఞానంపై అవగాహన ఉండాలని ఎంపీపీ గద్దె పుష్పరాణి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై శిక్షణ తరగతులు నిర్వ హించారు. జడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామ కృష్ణ మాట్లాడుతూ తాగునీరు, పారిశుధ్య సమస్యలపై సత్వరంగా స్పందించాలన్నారు. ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీ టీసీ సభ్యులు పాల్గొన్నారు.

అమీనాపురంలో గ్రామసభ

పమిడిముక్కల, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : అమీనాపురంలో మంగళ వారం రెవెన్యూ గ్రామసభ నిర్వహించి ప్రజ ల నుంచి 13 అర్జీలు స్వీకరించారు. తహసీ ల్దార్ కె.నవీన్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

చెత్తకుప్పలు తగలబెట్టడంతో ఇబ్బందులు

పమిడిముక్కల, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : చెత్త నుంచి సంపద తయా రు చేయాల్సి ఉండగా, చెత్తను తగలబెడుతూ వాతావరణ కాలుష్యానికి కారకులవు తున్నారు. కపిలేశ్వపురం పంచాయతీ పరిధిలో మంటాడ - లంకపల్లి ఆర్ అండ్ బీ రోడ్డుపక్కన చెరువు సమీపాన సంపద తయారీ కేంద్రం గతంలో ఏర్పాటు చేశారు. చెత్తను తగల బెట్టడంతో పొగ కమ్ముకోవడంతో రోడ్డుపై వాహనాలు నడిపే వారికి అసౌకర్యం కలుగుతోంది.

సమన్వయంతో పనిచేసి లక్ష్యాలు చేరుకోవాలి

పమిడిముక్కల, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధ నకు అధికారులు, ప్రజల సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో డి.వెంకటేశ్వర రావు అన్నారు. గ్రామాలలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై పంచాయతీ సర్పంచ్‌లు, కార్య దర్శులు, సచివాలయ సిబ్బందికి మంగళవారం రెండోరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని లక్ష్య సాధనకు చేయవలసిన కృషిని తెలియచేశారు. వివిధ శాఖల అధికారులు పలుసూచనలు చేశారు.

మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్-2024లో జుర్ముజవరం హెచ్‌ఎం స్వర్ణవాహిణికి పతకాల పంట

పామర్రు, డిసెంబరు (ఆంధ్రజ్యోతి) : మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్-2024 పోటీల్లో జుర్ముజవరం ఎంపీపీ పాఠశాల హెచ్‌ఎం దండే స్వర్ణ వాహిణి షాట్‌పుట్, జావెలిన్ త్రోలు బంగారు పతకాలు, లాంగ్‌జంప్‌లో రజత పతకం, పరుగు పందెంలో రజత పతకాల్ని సాధించారు. కనుమూరు జడ్పీ పాఠశాల విశ్రాంత వ్యాయమ ఉపాధ్యాయుడు దేవిరెడ్డి ఆనందరెడ్డి ట్రిబుల్ జంప్‌లో స్వర్ణ పతకం, జావ్‌లెన్ త్రోలో రజత పతకం సాధించారు. పామర్రు జడ్పీ వ్యాయామ ఉపాధ్యాయుడు మురళి రజత, కాంస్య పతకాలు సాధించారు.


రెండు స్వర్ణ, రెండు రజిత పతకాల్ని సాధించిన స్వర్ణవాహిణి

రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం

తోట్లవల్లూరు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలను, రైతులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. తోట్లవల్లూరులో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సులో గురుమూర్తి పాల్గొని ప్రసంగించారు. బంగాళతోట భూములను తిరిగి దళితులకు వ్యవసాయానికి అప్పగించాలని ఈడ్పు గంటి డేవిడ్‌రాజు అర్జీ అందించారు. తహసీల్దార్ ఎం కుసుమకుమారి, వీఆర్వోలు జ యలక్ష్మీ, వీరాస్వామి, పి నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

సుస్థిరమైన అభివృద్ధికి కృషి చేయాలి

గ్రామాల్లో వనరులను ఉపయోగించుకుని సుస్థిర అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని ఎంపీడీవో రవికాంత్ కోరారు. తోట్లవల్లూరు సచివాలయం-1లో సర్పం చ్‌లు, కార్యదర్శులు, సచివాలయాల సిబ్బందికి రెండు రోజుల శిక్షణ తరగతులు మంగ ళవారం ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా తరగతులకు సర్పంచ్‌లు ఆసక్తిచూపలేదు. ఒకరిద్దరు మాత్రమే హాజరయ్యారు. ఈవోపీఆర్డీ వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

వైఎస్ షర్మిలరెడ్డి పుట్టినరోజు వేడుక

తోట్లవల్లూరు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి పుట్టినరోజు వేడుకలను పామర్రు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త మొవ్వా మోహన్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం తోట్లవల్లూరు లయన్స్ క్లబ్‌లో నిర్వహించారు. కేక్‌ను ఆయన కట్ చేశారు. నిరుపేదలకు అన్నదానం చేశారు. ఏపీ ఆదివాసీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భుజంగ నాయక్ బాణావత్, మాజీ సర్పంచ్ చాగంటి సాంబిరెడ్డి(అంజిరెడ్డి), వల్లూరు గాంధీ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ సాంబిరెడ్డి కాంగ్రెస్‌లో చేరిక

వైసీపీనేత, భద్రిరాజుపాలెం మాజీ సర్పంచ్ చాగంటి సాంబిరెడ్డి (అంజిరెడ్డి) మంగళవారం పామర్రు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మొవ్వా మోహన్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సాంబిరెడ్డిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడిగా త్వరలో నియమిస్తామని మోహన్‌రావు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ఆదివాసీ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భుజంగ నాయక్ బాణావత్ పాల్గొన్నారు.


రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

కంకిపాడు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : బైక్ అదుపు తప్పి పంట కాలువలో పడటంతో యువకుడు మృతి చెందిన ఘటన ఈడుపుగల్లులో మంగళవారం తెల్లవారు జామున జరిగింది. సేకరిం చిన సమాచారం మేరకు ఉప్పలూరు గ్రామానికి చెందిన కొట్ట గోపి సాయి (30) గత కొంత కాలంగా పోరంకిలో నివాసముంటున్నాడు. ఓ ప్రైవేటు ట్రావె ల్స్‌లో బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. మంగళ వారం తెల్లవారు జామున పోరంకి నుంచి ఈడుపు గల్లు మీదుగా ఉప్పలూరు వెళ్తుండగా మోటార్ బైక్ అదుపు తప్పి పంట కాలువలో పడిపోయాడు. దీంతో తలకు తీవ్రమైన గాయం కావడంతో సాయి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందు కున్న కంకిపాడు ఎస్సై సందీప్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై డి. సందీప్ తెలిపారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి

● ఎమ్మెల్సీ కె.లక్ష్మణరావు

ఉయ్యూరు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : పెన్షనర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తున్నట్టు ఎమ్మెల్సీ కె.లక్ష్మణ రావు అన్నారు. జాతీయ పెన్షనర్స్ దినోత్సవం పుర స్కరించుకుని రాష్ట్రప్రభుత్వ పెన్షనర్స్ అసోసియే షన్ ఉయ్యూరు యూనిట్ ఆధ్వర్యంలో మంగళ వారం నాగళ్ళ రాజేశ్వరమ్మ- జానకీరామయ్య విజ్ఞాన కేంద్రం ఆవరణలో రాష్ట్రప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ ఉయ్యూరు యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సైబర్ నేరాలు, మోసపోతున్న పరిస్థితులు, జాగ్రత్తలను విజిలెన్స్ అండ్ సెక్యూటీ ఏపి ట్రాన్స్‌కో డీఎస్పీ కె.ధర్మేంద్ర తెలియచేశారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కె.లక్ష్మణరావు

కోర్టుల్లో ఉన్న కేసులకు సంబంధించి హైకోర్టు న్యాయవాది టీవీబీ రాజేశ్వరరావు మాట్లాడారు. రిటైర్డ్ ఎంఈవో కేఏ విశ్వమోహన్ అధ్యక్షతన జరి గిన సమావేశంలో ఫైనాన్షియల్ అడ్వయిజర్, లయ న్స్‌క్లబ్ జోన్ చైర్‌పర్సన్ ఎండీఇస్మాయిల్, దినవహి ప్రసాద్, టాక్స్ కన్సల్టెంట్ సీహెచ్ మురళి, ఎస్టీవో ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాష్ట్రపతి రాకతో ట్రాఫిక్ మళ్లింపు

హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రపతి ద్రౌపదిముర్ము విజయవాడ పర్యటన కారణంగా మంగళవారం హనుమాన్‌జంక్షన్‌లో వాహనాలను దారి మళ్లించారు. ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో బొమ్ములూరు చెక్ పోస్టు, హనుమాన్‌జంక్షన్ సెంటర్‌లో వాహనాలను మళ్లించారు. హైదరాబాద్ వెళ్లే భారీ వాహనాలను నూజివీడు, ఇబ్రహీంపట్నం మీదుగా చెన్నై వెళ్లే వాహనాలను గుడివాడ మీదుగా మళ్లించారు.

పైడమ్మ సేవలో ప్రముఖులు

పెడన, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : పైడమ్మ తల్లి జాతర ఉత్సవాలు మంగళవారం నాలుగవ రోజుకు చేరాయి. అకులమన్నాడుకు చెందిన పెన్నేరు రామకృష్ణ, పెడనకు చెందిన తోట రంగనాథరావు, మట్టా రవికుమార్‌లు అమ్మవారిని దర్శించుకున్న భక్తు లకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు బొడ్డు ఆనందరావు, పత్తిపాటి జయకృష్ణ, మల్లంపల్లి శ్రీనివాసరావు క్యూలైన్లను పర్యవేక్షించారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపా లరావు, ఆయన సతీమణి, మునిసిపల్ మాజీ చైర్‌ప ర్సన్ బొడ్డు పద్మజాకుమారి మంగళవారం పైడమ్మత ల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈవో తిక్కి శెట్టి వీరవెంకట మోహనరావు, వ్యవస్థాపక ధర్మకర్త తోట రామారావులు వేణుగోపాలరావు, పద్మజాకుమారి దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సత్కరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మచిలీ పట్నం శ్రీపాద ఫంక్షన్ హాలు వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమా దంలో యువకుడు దుర్మ రణం చెందాడు. ఆర్ పేట సీఐ ఏసుబాబు అందించిన వివరాలిలా ఉన్నాయి. గొడుగుపేటకు చెందిన కుంభం వరప్రసాద్ (21) బైక్‌పై వెళుతుండగా కావేరి ట్రావెల్ బస్సు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. వరప్రసాద్ మృతదే హాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుప త్రికి తరలించారు. బస్సు డ్రైవర్ సురేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. వరప్రసాద్ తండ్రి వీరారెడ్డి ఫిర్యాదు మేరకు ఆర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


వరప్రసాద్ (ఫైల్)

మచిలీపట్నం

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	108, 116, 127
చికెన్ విత్ స్కిన్	202
చికెన్ స్కిన్‌లెస్	212

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ.610

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం


వరప్రసాద్ (ఫైల్)

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం శ్రీపాద ఫంక్షన్ హాలు వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం చెందాడు. ఆర్‌పేట సీఐ ఏసుబాబు అందించిన వివరాలిలా ఉన్నాయి. గొడుగుపేటకు చెందిన కుంభం వరప్రసాద్ (21) బైక్‌పై వెళుతుండగా కావేరి ట్రావెల్ బస్సు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. వరప్రసాద్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సు డ్రైవర్ సురేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. వరప్రసాద్ తండ్రి వీరారెడ్డి ఫిర్యాదు మేరకు ఆర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


బందరు డీసీ చైర్మన్ తూమాటి వెంకయ్య, ఉపాధ్యక్షుడు లోయ వెంకట శ్రీనివాస్‌లను సత్కరిస్తున్న మాజీ ఎంపీపీ కాగిత


గూడూరు డీసీ చైర్మన్ పోతన స్వామిని అభినందిస్తున్న కూటమి నాయకులు


బంటుమిల్లి డీసీ చైర్మన్ కాశీ విశ్వేశ్వరరావును అభినందిస్తున్న కాగిత


శ్రీకాకుళం డీసీ చైర్మన్ ఐనపూడి భానుప్రకాష్, పాలకవర్గాన్ని సత్కరిస్తున్న టీడీపీ నేతలు


చల్లపల్లి డీసీ చైర్మన్‌గా మూడోసారి ఎన్నికైన నిడమానూరి దిలీప్‌కుమార్‌ను సత్కరిస్తున్న పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు

డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్లు వీరే

బందరు డీసీ చైర్మన్‌గా వెంకయ్య

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : బందరు డీసీ చైర్మన్‌గా గుండుపాలెంకు చెందిన తూమాటి వెంకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బందరు ఈస్ట్ నుంచి ఎన్నికైన లోయ వెంకట శ్రీనివాస్‌ను ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. గుడివాడకు చెందిన హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రత్నశ్రీ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. తహసీల్దార్ మధుసూదనరావు పర్యవేక్షించారు. మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, కుంచే నాని, తలారి సోమశేఖర్, లంకే శేషగిరి పాల్గొన్నారు.

గూడూరు డీసీ చైర్మన్‌గా పోతన స్వామి

గూడూరు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : గూడూరు డీసీ చైర్మన్‌గా పోతన స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రతి ఎకరాకు సాగునీరందించే బాధ్యత నీటి సంఘం అధ్యక్షులపై ఉందని పోతన స్వామి అన్నారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, ఎంపీ వల్లభనేని బాలశౌరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పోతన స్వామి నాయకులు నాయకులు గజమాలతో సత్కరించారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం డీసీ చైర్మన్‌గా భానుప్రకాష్

ఘంటసాల, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడిగా ఘంటసాల నీటి సంఘ అధ్యక్షులు అయినపూడి భానుప్రకాష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీకాకుళంలోని ఇరిగేషన్ కార్యాలయంలో ఎన్నిక జరిగింది. జరిగింది. శ్రీకాకుళం డీసీ పరిధిలోని ఎనిమిది నీటి సంఘాల అధ్యక్షులు డీసీ చైర్మన్‌గా అయినపూడి భానుప్రకాష్‌ను (టీడీపీ), ఉపాధ్యక్షునిగా సుగ్గున రాంబాబును (జనసేన) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి మద్దూరి సూర్యగోపాలకృష్ణమూర్తి, ఉప ఎన్నికల అధికారి తిరుమలశెట్టి వీరాంజనేయులు ధృవీకరణ పత్రాలు అందజేశారు. అధ్యక్షుడు భాను ప్రకాష్, ఉపాధ్యక్షుడు రాంబాబులను కార్యవర్గసభ్యులు గొంది శ్రీనివాస ప్రసాద్, కాట్రగడ్డ రవీంద్రబాబు, కడియాల వెంకట్రామ్, బోయిన నాగేంద్రరావు, దాసరి సతీష్‌బాబు, తొట్టెంపూడి రాధాకృష్ణ ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్షుడు తుమ్మల చౌదరిబాబు, పరుచూరి సుభాష్ చంద్రబోస్, గొర్రెపాటి వెంకట రామకృష్ణ, అత్తులూరి గోపి చంద్, వేమూరి సాయి వెంకటరమణ, తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), తహసీల్దార్ బి.విజయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నాగాయలంక డీసీ చైర్మన్‌గా బండ్రెడ్డి

నాగాయలంక, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): నాగాయలంక డీసీ పరిధిలోని ఎనిమిది నీటి సంఘాలతో పాటు అవనిగడ్డ, కోడూరు మండలాల్లోని మందపాకల, అశ్వారావుపాలెం, వేకనూరు నీటి సంఘాల అధ్యక్షులు 11 మంది పాల్గొని డీసీ చైర్మన్‌గా నాగమల్లిఖార్జునరావును, ఉపాధ్యక్షుడిగా కొక్కిలిగడ్డ నరసింహారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి ఆర్.ప్రతిభ వారికి ధృవీకరణ పత్రాలను అందజేశారు. మండలి వెంకట్రామ్, మెండు లక్ష్మణరావు అభినందించారు.



కోడూరు డీసీ చైర్మన్‌గా దేవనబోయిన

కోడూరు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా పని చేయాలని జనసేన నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో కోడూరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా బచ్చు రఘునాథ్ ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులు ధృవీకరణ పత్రాలు అందజేశారు. డీసీ చైర్మన్ వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ రఘునాథ్ ప్రసాద్ లను మండలి వెంకట్రామ్ ఘనం గా సత్కరించారు. కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నూతన కార్యవర్గ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

నిడమానూరి దిలీప్‌కుమార్ హ్యాట్రిక్

చల్లపల్లి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ (డీసీ) చైర్మన్‌గా సీనియర్ టీడీపీ నేత నిడమానూరి దిలీప్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దిలీప్‌కుమార్ మూడోసారి డీసీ చైర్మన్‌గా ఎన్నికకావటం విశేషం. వైస్ చైర్మన్‌గా వాడపాలెం నీటి సంఘం అధ్యక్షుడు చిల్లా సీతారామయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చైర్మన్, వైస్ చైర్మన్‌లను టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, నడకుదిటి జనార్దనరావు, ఎం పీపీ కోట విజయరాధిక, జడ్పీటీసీ సభ్యుడు మెడబలిమి మల్లిఖార్జునరావు, సర్పంచ్‌లు పైడిపాముల కృష్ణకుమారి, పొలిమెట్ల ఏసుబాబు, కొల్లూరి వెంకటేశ్వరరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, రావి నాగేశ్వరరావు, రావి రత్నగిరి, మోర్ల ప్రసాద్, మోర్ల శివ, రావి చిట్టి, రావెళ్ల విజయ్, పరుచూరి కమలాకరరావు తదితరులు సత్కరించారు. జిల్లా ఆడిట్ అధికారి వై.సూర్యభాస్కరరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. నీటిసంఘాల అధ్యక్షులు గొరిపర్తి సుబ్బారావు, మత్తి నాగమల్లేశ్వరరావు, నూకల నరేష్‌కుమార్, చలమలశెట్టి వెంకట రమణారావు, కేసన రమేష్, గంజాల శ్రీరాములు, వేములపల్లి పిచ్చేశ్వరరావు, గొర్రెపాటి దుర్గానాగేశ్వరరావు, భోగిరెడ్డి సాంబశివరావు పాల్గొనగా, వారినీ పూలమాలలు, దుశ్శాలువాలతో సన్మానించారు.

బంటుమిల్లి డీసీ చైర్మన్‌గా కాశీ విశ్వేశ్వరరావు

బంటుమిల్లి,డిసెంబరు 17(ఆంధ్రజ్యోతి): బంటుమిల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా అర్తమూరు గ్రామానికి చెందిన టీడీపీ బీసీ నాయకుడు బొర్రా కాశీ విశ్వేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ఆయనకు అభినందనలు తెలిపారు. ఇరిగేషన్ బంగ్లాలో జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ సుదర్శన్ సమక్షంలో ఎన్నికలు జరిగాయి. మండలంలోని ఎనిమిది నీటి సంఘాల అధ్యక్షులు చైర్మన్‌గా బొర్రా కాశీ విశ్వేశ్వరరావు, వైస్ చైర్మన్‌గా బడుగు వెంకటేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు కూనపరెడ్డి వీరబాబు, వివిధ పార్టీల నాయకులు కాశీ విశ్వేశ్వరరావు, బడుగు వెంకటేశ్వరరావులకు శుభాకాంక్షలు తెలిపారు.



కృత్తివెన్ను డీసీ చైర్మన్‌గా నెక్కంటి

కృత్తివెన్ను, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి) : కృత్తివెన్ను డిస్ట్రిబ్యూటర్ కమిటీ (డీసీ) చైర్మన్‌గా నెక్కంటి విజయ భాస్కరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా పద్మావతి వ్యవహరించారు. నీటి సం ఘాల అధ్యక్షులంతా కలిసి ఏకగ్రీవంగా డీసీ చైర్మన్‌గా నెక్కంటి విజయ భాస్కరరావు, వైస్ చైర్మన్‌గా బొర్రా ఏడుకొండలను ఎన్నుకున్నారు. పద్మావతి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కమిటీని కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందించారు.

రెవెన్యూ సదస్సుల్లో సమస్యలు ఏకరువు

మోపిదేవి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే విధానంలో భూమి తక్కువగా ఉందని చూపించారని, తిరిగి సర్వే చేసి చూపించాలని నాగాయితిప్ప గ్రామానికి చెందిన రైతులు తహసీల్దార్ ఎం.శ్రీవిద్యకు తెలియజేశారు. నాగాయితిప్పలో మంగళవారం రెవెన్యూ సదస్సు జరిగింది. నాగాయితిప్ప గ్రామానికి చెందిన గరికపాటి రామారావు, నాంచారయ్య, కంఠమనేని బాపయ్యలు రీ సర్వే చేసిన సమయంలో భూములకు సంబంధించిన రికార్డులు తారుమారు అయ్యాయని, వాటిని సరి చేయాలని కోరారు. కంఠమనేని బాపయ్యకు చెందిన వారసత్వంగా వచ్చిన భూ మిని రీ సర్వే సమయంలో కొనుగోలు చేసినట్లు నమోదు చేశారన్నారు. దానిని సరి చేసి వారసత్వంగా వచ్చినట్లు ఇవ్వాలని తెలిపారు. సమస్యలు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించనున్నట్లు తహసీల్దార్ తెలిపారు. మండల సర్వేయర్ రామకృష్ణ, ఆర్ఐ శ్రీనివాసరావు, వీఆర్వో వెంకటేశ్వరరావు, గ్రామసర్పంచ్ గరికపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అవనిగడ్డ రూరల్ : భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ నాగమల్లేశ్వరరావు అన్నారు. మోదుమూడి సచివాలయం వద్ద సర్పంచ్ బచ్చు బేబీ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతుల నుంచి 29 అర్జీలు స్వీకరించారు. ఎంపీటీసీ సభ్యుడు బొప్పన భాను, ఆర్ఐ బాలాజీ, వీఆర్వోలు పాల్గొన్నారు. కోడూరు : రైతుల భూముల సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని డిప్యూటీ తహసీల్దార్ సౌజన్య కిరణ్మయి తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ వెన్నా షైనీ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, అడంగల్ కరెక్షన్, భూ సర్వే తదితర సమస్యలపై రైతుల వద్ద నుంచి 18 అర్జీలు వచ్చినట్లు డిప్యూటీ తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుభాషిని, మండల సర్వేయర్లు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. పెడన రూరల్ : మండలంలోని గురివిందగుంట, కవిపురం, కొంగంచర్ల, కుమ్మరిగుంట గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూసదస్సులో ఏడు అర్జీలు వచ్చాయని తహసీల్దార్ కె.అనిల్‌కుమార్ తెలిపారు. పట్టాదారు పుస్తకాలలో పేర్ల తప్పులు, అడంగల్ సవరణ చేయాలని రైతులు తెలిపారన్నారు. ఆర్ఐ విజయలక్ష్మి, వీఆర్వోలు రైతులు పాల్గొన్నారు.


పాడిరైతుల సమస్యలు తెలుసుకుంటున్న చలసాని ఆంజనేయులు

పాల ఉత్పత్తిదారుల ఆర్థికాభివృద్ధే ధ్యేయం

బంటుమిల్లి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పాల ఉత్పత్తిదారుల అభ్యున్నతి, ఆర్థికాభివృద్ధే ధ్యేయమని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. మండలంలోని మలపరాజుగూడెం, రామవరపుమోడి పాల ఉత్పత్తిదా రుల పరస్పర సహాయక సహకార సంఘాలను సందర్శించి పాల ఉత్పత్తిదారుల సమస్యలు తెలుసుకున్నారు. పశు బీమా, క్షీరబంధు, వైద్య శిబిరాలు, దాణా, గడ్డి వంటివి అందిస్తూ రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. పాలకవర్గ సభ్యులు, జడ్పీటీసీ అర్జాన గేష్, గుడ్లవల్లేరు పాలశీతలీకరణ మేనేజర్ తోట సత్యనారాయణ, పుప్పాల శ్రీరామ్మూర్తి, గూడవల్లి శ్రీనివాసరావు, సూపర్ వైజర్ చొప్పికట్ల వరప్రసాద్, వేతన కార్యదర్శి ధనుంజయుడు, ఆదిశేషు, రైతులు పాల్గొన్నారు.


చంద్ర రాజకుమారికి నివాళులర్పిస్తున్న మహిళా సమాఖ్య నేతలు

మహిళాభ్యున్నతికి నిరంతరం పాటుపడిన రాజకుమారి

చల్లపల్లి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మహిళల అభ్యున్నతికోసం నిరంతరం పాటుపడిన నేత కామ్రేడ్ చంద్ర రాజకుమారి అని మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మల్లుపెద్ది రత్నకుమారి అన్నారు. మహిళా సమాఖ్య జాతీయ నేత కామ్రేడ్ చంద్ర రాజకుమారి ఆరో వర్ధంతి చల్లపల్లి సీఆర్.వికాస కేంద్రంలో మంగళవారం జరిగింది. రత్నకుమారి మాట్లాడుతూ, మహిళా సాధికారిత కోసం అహర్నిశలు పాటుపడిన రాజకుమారి మహిళల ఆర్థిక స్వావలంబన కోసం రామానంద తీర్థ ట్రస్ట్ సహకారంతో ఉపాధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు నిర్వహించి మహిళల్లో ఆత్మస్థైర్యాన్ని నింపి అండగా నిలిచిన ధీరవనిత అన్నారు. జిల్లా నేతలు హనుమానుల రాణికుమారి, నియోజకవర్గ కార్యదర్శి కంచర్ల ప్రభుకుమారి, అట్లూరి స్వరూపరాణి, అనితకుమారి, కోటేశ్వరమ్మ, రైతుసంఘం జిల్లా కార్యదర్శి గుత్తికొండ రామారావు, పెనుమత్స ప్రభాకర్, సిద్ధాబత్తుల వాసు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుడికి రూ.1.50 లక్షల సీఎం సాయం

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో బాధపడే బాధితులను సీఎం చంద్రబాబు వెంటనే ఆదుకుంటారని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళవారం రెండు కిడ్నీలు పాడై డయాలసిస్‌లో ఉన్న 11 ఏళ్ళ బాలుడు దొడ్డాకుల శ్యామ్ సంతోష్‌కు రూ. లక్షా 50 వేల ముఖ్యమంత్రి సహాయనిధిని అందజేశారు. అంతే కాకుండా ప్రతినెలా కిడ్నీ పేషెంట్లకు ఇచ్చే పెన్షన్ రూ.10వేలు విడుదల చేయించారు. మాజీ ఫ్లోర్ లీడర్ పల్లపాటి సుబ్రహ్మణ్యం, టీడీపీ నాయకుడు అక్కుమహంతి రాజా, పడమట నాగరాజు, తలారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పైడమ్మ సేవలో ప్రముఖులు

పెడన, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : పైడమ్మ తల్లి జాతర ఉత్సవాలు మంగళవారం నాలుగవ రోజుకు చేరాయి. ఆకులమన్నాడుకు చెందిన పెన్నేరు రామకృష్ణ, పెడనకు చెందిన తోట రంగనాథరావు, మట్టా రవికుమార్‌లు అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు బొడ్డు ఆనందరావు, పత్తిపాటి జయకృష్ణ, మల్లంపల్లి శ్రీనివాసరావు క్యూలైన్లను పర్యవేక్షించారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, ఆయన సతీమణి, మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ బొడ్డు పద్మజాకుమారి మంగళవారం పైడమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈవో తిక్కిశెట్టి వీరవెంకట మోహనరావు, వ్యవస్థాపక ధర్మకర్త తోట రామారావులు వేణుగోపాలరావు, పద్మజాకుమారి దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సత్కరించారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి


పెన్షనర్లను సత్కరిస్తున్న సంఘ నేతలు

అవనిగడ్డ, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్ అన్నారు. ఆలిండియా పెన్షనర్ల డే సందర్భంగా అవనిగడ్డలో స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్ల అసోసియేషన్ భవనంలో పెన్షనర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 15 మంది సీనియర్ పెన్షనర్లను సత్కరించారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రామకృష్ణ, అబ్దుల్ అజీజ్, కోశాధికారి ఆర్.నాగేశ్వరరావు, కాశీభట్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. పెడన : రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పెడన మండల యూనిట్ సర్వసభ్య సమావేశం మంగళవారం పట్టణంలోని శ్రీ సత్యసాయి మందిరంలో జరిగింది. సమావేశానికి అసోసియేషన్ అధ్యక్షుడు మట్టా రాధాకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. రిటైర్డు ఉద్యోగుల సమస్యలను చర్చించారు. రిటైర్డు ఉద్యోగులు కొత్త ఫణిభూషణరావు, దావు రత్తమ్మ, అబ్దుల్ సుభానీలను సన్మానించారు. స్టేట్ బ్యాంకు మేనేజర్లు వీరవసంతరావు, ఎస్. వీరేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రిటైర్డు ఎంఈవో చిన్నం సువర్ణరాజు, వ్యవసాయ శాఖ రిటైర్డు డీడీ యక్కల భాస్కరరావు ఆత్మీయ అతిథులుగా హాజరయ్యారు.

విద్యుత్ అదాలత్ రేపు

చల్లపల్లి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 19వ తేదీ గురువారం అవనిగడ్డలోని రెవెన్యూ భవనంలో ఉదయం 10 గంటలకు విద్యుత్ అదాలత్ జరుగుతుందని విద్యుత్ శాఖ ఉయ్యూరు ఈఈ డి.కృష్ణ నాయక్ తెలిపారు. అదాలత్‌లో సీజీఆర్ఎఫ్ చైర్మన్ జస్టిస్ ఎస్.విక్టర్ ఇమ్మానియేల్, ఫోరం సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొంటారన్నారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను లిఖిత పూర్వకంగా అర్జీలు ఇచ్చి పరిష్కారం చేసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయాలు, హెచ్చు తగ్గులు, మీటర్ సమస్యలు, బిల్లుల సమస్యలు, విద్యుత్ సరఫరాకు సంబంధించిన అన్ని సమస్యలు ఈ సదస్సు దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు.

నిబంధనలు పాటించాలి

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్సై వెంకటేశ్వరరావు సూచించారు. కోనేరుసెంటర్, నాయర్‌బడ్డీ, రేవతి, లక్ష్మీటాకీసు సెంటర్లలో ఆటోడ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రయాణికులను భద్రతగా గమ్యం చేర్చాలన్నారు.

దుస్తుల పంపిణీ

గూడూరు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మల్లవోలు యానాదుల కాలనీలో క్రైస్ట్ ఫెలోషిప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాకినాడ నుంచి వచ్చిన క్రైస్ట్ ఫెలోషిప్ మినిస్ట్రీస్ డైరెక్టర్ రెవ డా. ఎం. జోసఫ్ మాట్లాడుతూ, క్రీస్తు ప్రేమను క్రియలలో చూపించాలన్నారు. 100 మంది వృద్ధులకు దుప్పట్లు, 100 మందికి స్త్రీలకు చీరెలు, 50 మంది చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ జాహ్నవి జోసఫ్ బృందం, సంఘ కాపరి రెవ కె. హనోక్, జాన్‌బాబు, సేవకులు పాల్గొన్నారు.

శానిటేషన్‌కు ప్రాధాన్యం

అవనిగడ్డ రూరల్, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలకు ప్రాధాన్యతనివ్వాలని డీఆర్పీ రాజనాల ఫణీంద్ర కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గ్రామీణ అభివృద్ధిపై శిక్షణా తరగతులు మంగళవారం ఎంపీడీవో మరియ కుమారి అధ్యక్షతన నిర్వహించారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఎంపీపీ తుంగల సుమతి దేవి, ఈవోపీఆర్డీ అరుణకుమారి, ఎంఈవో-2 అన్నపరెడ్డి పిచ్చియ్య పాల్గొన్నారు.



శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

చల్లపల్లి, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : హర్యానాలో జరిగిన జాతీయ స్థాయి స్కేటింగ్ పోటీల్లో రామానగరం శ్రీచైతన్య స్కూల్ విద్యార్థినులు మోటుపల్లి మనోజ్ఞ మాన్వి, తోట శృతి పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ డి.సురేష్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థినిలను చైతన్య స్కూల్ ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజర్ మద్దినేని మురళీకృష్ణ, రీజనల్ ఇన్‌చార్జి రాజేష్ బాబు, ప్రిన్సిపాల్ డి.సురేష్, కోచ్‌లు కె.సుబ్బు, ఎస్.జాహ్నవి అభినందించారు.

వైభవంగా పడిపూజ

కోడూరు, డిసెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఉల్లిపాలెంలో మంగళవారం మహా పడిపూజ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. పెద్ది లక్ష్మణరావు 18వ శబరిమల యాత్ర సందర్భంగా ఉల్లిపాలెం ప్రధాన సెంటర్‌లో మహాపడిపూజ నిర్వహించారు. ప్రధాన అర్చకులు శ్రీను గురుస్వామి ప్రత్యేకపూజలు నిర్వహించగా, మొరతోట భవాని శంకర్ బృందం అయ్యప్ప స్వామి నామసంకీర్తన నిర్వహించారు.